అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 14 మే 2024 పేజీలు : 04

# స్ట్రాంగ్ రూముల్లో అభ్యర్థుల భవితవ్యం భద్రం

-ప్రశాంతంగా ముగిసిన పోలింగ్ - గెలుపుపై ఎవరి అంచనాలు వారివే....





సాయి: ఓటు హక్కు వినియోగించుకుంటున్న కలెక్టర్ దంపతులు తెదేపా అభ్యర్థి పల్లె సింధూర, క్రిష్ణకిషోర్ రెడ్డి, పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి కుటుంబ సభ్యులు

**శ్రీసత్యసాయిజిల్లా, మే 13, ప్రభాతవార్త ప్రతినిధి**
సార్వత్రిక ఎన్నికలు సోమవారం సజావుగా పూర్త వడంతో ఆయా నియోజకవర్గాల అభ్యర్థుల భవితవ్యం స్ట్రాంగ్ రూములలో భద్రమైంది. శ్రీసత్యసాయిజిల్లా వ్యాప్తంగా 2024-సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. హిందూపురం పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో తొలుత పోలింగ్ మందకోడిగా సాగినప్పటికీ రాను రాను ఊపందుకుంది. హిందూపురం పార్లమెంట్ వ్యాప్తంగా ఉదయం 09:00 గంటలకు 6.82 శాతంతో ప్రారంభమైన పోలింగ్11:00 గంటలకు 21.36%, మధ్యాహ్నం 01:00 గంటకు 38.57%, 03:00 గంటలకు 56.83%, 04:00 గంటలకు 63.20%, 05:00 గంటలకు 70.23%, 06:00 గంటలకు 74.70% నమోదైంది. జిల్లా వ్యాప్తంగా 16,56, 775 మంది ఓటర్లు ఉండగా, అందులో 8,24,048 మంది పురుషులు, 8,32,651 మంది స్త్రీలు, 76 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారు. ఓటింగ్ చివరి సమయమైన 06:00గంటల కల్లా 74.70% ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా 31,079 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లాలో 1571 పోలింగ్ కేంద్రంలో మిగతా 4 లో...

# హిందూపురంలో భారీగా పోలింగ్

- చిలమత్తూరు, లేపాక్షిలో ఘర్షణలు






ఓటు వేసిన బాలకృష్ణ దంపతులు, ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక,గుడ్డంపల్లి వేణురెడ్డి, ఎంపి అభ్యర్థి శాంతమ్మ

**హిందూపురం, మే 13 ప్రభాతవార్త**
పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలకు సోమవారం జరిగిన పోలింగ్‌లో ఓటర్ల నుండి భారీ స్పందన రావడంతో 78 శాతం పైగా పోలింగ్ నమోదైంది. టిడిపి మిత్రపక్షాల అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే బాలకృష్ణ, వైసిపి అభ్యర్థి కురుబ దీపిక మధ్య పోటీ నెలకొన్న క్రమంలో రెండు పార్టీల కేడర్ ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తీసుకరావడంలో సఫలీకృతుల య్యారు. ఉదయం మొదటి రెండు గంటల్లో మందకొడిగా ప్రారంభమైన పోలింగ్ తరువాత పుంజుకుని భారీ స్థాయిలో నమోదైంది. పోలింగ్ సమయం సాయంత్రం 6 గంటలకు ముగిసినప్పటికి పలుచోట్ల జనం ఇంకా క్యూలు కట్టడంతో రాత్రి 8 గంటల వరకు పోలింగ్ మిగతా 4 లో...

# సజావుగా సాగిన పోలింగ్

76.10 శాతం పోలింగ్ నమోదు





ఓటు హక్కు వినియోగించుకున్న ఎంఎల్ఏ దంపతులు, గోనుగుంట్ల దంపతులు, కూటమి అభ్యర్థి సత్యకుమార్

**ధర్మవరం టౌన్, మే 13 ప్రభాతవార్త**
సాధారణ ఎన్నికల సందర్భంగా సోమవారం జరిగిన పోలింగ్ స్వల్ప తగాదాలు తప్ప మొత్తానికి సజావుగా జరిగింది. ఉదయం కురిసిన వానజల్లులతో ప్రశాంత వాతావరణం నెలకొనడంతో అన్ని పోలింగ్ కేంద్రాలు ఓటర్లతో కిక్కిరిసి పోయాయి. ఉదయం 6 గంటల నుండే క్యూలు కట్టడం ప్రారంభించారు. రోజంతా ఎడ తెరిపి లేకుండా పోలింగ్ సాగడంతో నియోజకవర్గంలో పోలింగ్ శాతం అమాంతం పెరిగిపోయింది. పోలింగ్ సమయం ముగిసే సమయానికి 76.10 శాతం నమోదైనట్లు ఆర్ఓ వెంకటశివరామిరెడ్డి తెలిపారు. ఇంకనూ పలు పోలింగ్ కేంద్రాల్లో మిగతా 4 లో...

# ప్రశాంతంగా ఎన్నికలు

**- పెనుకొండ నియోజకవర్గంలో 78.77 శాతం పోలింగ్ నమోదు**
**- ఓటు హక్కు వినియోగించుకున్న తెదేపా, వైఎస్సార్ సీపీ, కాంగ్రెస్ అభ్యర్థులు**




ఓటు వేస్తున్న సవిత, ఉషశ్రీచరణ్.

**పెనుకొండ మే05 ప్రభాతవార్త**
పెనుకొండ నియోగజకవర్గంలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. నియోజకవర్గంలో కొన్ని చోట్ల ఈవియంలు మోరాయించడంతో ఎన్నికల ప్రక్రియ ఆలస్యంగా ప్రారంభయ్యాయి. సమయం ముగిసేటప్పటికీ పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరిఉన్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. పెనుకొండ నగరం పంచాయతీ పరిధిలోని బూత్ నెంబర్172లో ఈవియంలు మోరయించడంతో గంట ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైయింది. దీంతో పోలింగ్ సమయం 6 గంటలు ముగిసే సమయానికి దాదాపుగా 200 మంది క్యూ లైనుల్లో ఉన్నారు. దీంతో ఎన్నికల అధికారులు క్యూలో ఉన్న ఓటర్లుకు టోకెన్లు అందించి ఓటు వేసే అవకాశం కల్పించారు. అదే విధంగా గోరంట్ల మండలంలో పూలేరు వానవోలుల్లో సమయం ముగిసిన మిగతా 3 లో...

# 'దాడి'పత్రిలో ఎన్నికల ఉద్రిక్తత..!

**- ఎమ్మెల్యే కారుపై తెదేపా దాడి.. - తెదేపా ఏజెంట్‌పై వైకాపా కార్యకర్త దాడి**
**- అభ్యర్థులిద్దరిని గృహనిర్బంధం చేసిన పోలీసులు - పోలీసు ఉన్నతాధికారిపై ఎమ్మెల్యే ఆగ్రహం**



ధ్వంసమైన ఎమ్మెల్యే పెద్దారెడ్డి కారు

**తాడిపత్రి, మే13, ప్రభాతావార్త**
తాడిపత్రి పట్టణంలో ఎన్నికల వేడి తారాస్థాయికి చేరడంతో పరస్పర దాడులతో ఉద్రిక్తత నెలకొంది. గత ఎన్నికలను దృష్టిలో పెటుకొని పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాల్సిన ఉన్నతాధికారులు పూర్తిగా విఫలమయ్యారనే ఆరోపణల నేపథ్యంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఏఎస్పీ రామకృష్ణపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఎస్పీ మున్సిపల్ చైర్మన్‌కు తొత్తుగా వ్యవహరిస్తున్నాడని, నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన ఏఎస్పీ ఒక వర్గానికి కొమ్ముకాయడం వల్లనే తాడిపత్రిలో ఘర్షణ వాతావరణం నెలకొందని మిగతా 4లో...




పోలీసులతో వాదిస్తున్న మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి

# ఇది ప్రభుత్వ.. అనుకూలతకు సంకేతమా..? వ్యతిరేకతకు సంకేతమా..?

- భారీగా ఓటర్ల క్యూలపై ఎటు చూసినా చర్చ - వైసీపీ, టిడిపిలు ఎవరి ధీమా వారిదే..




నగరంలోని శ్రీనివాస్‌నగర్‌లోని నగరపాలక ప్రాథమిక పాఠశాలలో బారులు తీరిన ఓటర్లు , ఎల్ఆర్‌జి స్కూల్‌లో సోమవారం ఉదయమే పోలింగ్‌కు బారులు తీరిన ఓటర్లు

**అనంతపురం, మే 13 ప్రభాతవార్త బ్యూరో**
ఉమ్మడి అనంతపురం జిల్లాలో పలు పోలింగ్ బూతుల్లో ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం అవుతుందని సమాచారం ఉన్నా.. ఉదయం 6:30 గంటలకు ఎక్కడ చూసినా ఓటర్లు క్యూ కట్టారు. మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో క్యూలలో నిల్చున్నారు. సోమవారం రాత్రి 7 గంటలైనా కొన్ని ప్రాంతాల్లో ఓ టర్లు క్యూ లైన్‌లో ఉన్నారు. పెద్ద ఎత్తున ఓటర్లు క్యూలు కట్టి తమ ఓటు హక్కును నమోదు చేసుకున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 70 శాతం పైగా ఓట్లు నమోదు కావడం విశేషం. రాప్తాడు లాంటి నియోకవర్గాల్లో కూడా ఓటింగ్ సరళిని పరిశీలిస్తే పెద్ద ఎత్తున ఓట్లు పోలయ్యాయి. జిల్లాలోని 14 శాసనసభస్థానాల్లో ఓటింగ్ శాతం బాగా పెరిగింది. ఓటింగ్ శాతం బాగా పెరగడానికి కారణం ప్రభుత్వంపై ఉన్న సానుకూలతేనని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే దీనికి కారణం అని వైసీపీ వర్గీయులు చెబుతున్నారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలతోపాటు సీఎం మ ఏనిఫెస్టోలో చెప్పిన విధంగా అన్ని అమలు చేశారని, ఆ నమ్మకం ప్రస్తుతం కూడా పె రిగిందని, వైసీపీ మేనిఫెస్టోను నమ్మి ఓటర్లు ఈ విధంగా తీర్పు ఇస్తున్నారని, అందుకే పెద్ద ఎత్తున ఓటర్లు క్యూ లైన్‌లో నిలబడి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని వైసీపీ నేతలు చెబుతున్నారు. అయితే టిడిపి నేతలు మరోవిధంగా అభిప్రాయ పడుతున్నారు.

భారీ ఎత్తున ఓటర్లు క్యూ కట్టి తమ ఓటు హక్కు వినియోగించడం వెనుక రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేకతేనని సీఎం జగన్ నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వాన్ని దించి వేసి టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చే సేందుకు ఓటర్లు ఇలా స్పందించారని అభిప్రాయపడ్డారు. పోలింగ్ సరళిని బట్టి టిడిపి నేతృత్వంలో ప్రభుత్వం రావడం ఖాయమని టిడిపి వర్గాలు ధీమా వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున యువత కూడా దేశ విదేశాల నుంచి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వం రావాలన్నదే వారి ఉద్దేశ్యం అని టిడిపి నేతలు లెక్కలు చెబుతున్నారు.



వృద్ధురాలిని చేతులతో మోసుకెళ్లి ఓటు వేయిస్తున్న కానిస్టేబుల్



ఓటు వేయడానికి వీల్‌చైర్‌పై వచ్చిన వృద్ధుడు

# అనంతలో పలు చోట్ల హింసాత్మకం

- నేతల కార్లు ధ్వంసం - ఎమ్మెల్యే పెద్దారెడ్డి, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి హౌస్ అరెస్ట్



తాడిపత్రి కోనుప్పలపాడులో రాళ్లదాడికి పాల్పడుతున్న దృశ్యం

**అనంతపురం, మే 13 ప్రభాతవార్త బ్యూరో**
ఉమ్మడి అనంతపురం జిల్లాలో సోమవారం ఎన్నికల పోలింగ్ సందర్భంగా పలు చోట్ల హింసాత్మక సంఘటనలు చెదురు మొదురు ఘటనలు చోటు చేసుకున్నాయి. పోలీసులు తగిన చర్యలు వెంటనే తీసుకోకపోతే ఇంకా పెద్ద ఎత్తున హింసాత్మక సంఘటనలు చోటు చేసుకునేవి. కాడిపత్రి పట్టణంలోని ఓం శాంతి నగర్‌లో పోలింగ్ సరళిని పరిశీలించే సమయంలో వైసీపీ, టీడీపీ రెండు వర్గాలు రాళ్లు రువ్వుకున్నారు. ఈ సంఘటనలో ఎమ్మెల్యే పెద్దారెడ్డి, ఆయన ఇద్దరు కుమారులు హర్షవర్ధన్‌రెడ్డి, సాయి ప్రతాప్‌రెడ్డితోపాటు మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి, టిడిపి అభ్యర్థి జెసి అస్మిత్‌రెడ్డిలను పోలీసులు హౌస్ అరెస్ట్ చేయాల్సి వచ్చింది. తాడిపత్రిలోని ఓం శాంతి నగర్‌లో పోలింగ్ కేంద్రంలో ఘర్షణ జరుగుతోందని ఎమ్మెల్యే పెద్దారెడ్డి కుమారుడు హర్షవర్ధన్‌రెడ్డి పోలింగ్ బూత్‌కు వెళ్తుండగా, అదే సమయంలో మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి కూడా అక్కడకు వచ్చినట్లు సమాచారం. అదే సమయంలో ఎమ్మెల్యే పెద్దారెడ్డి కూడా మిగతా 3 లో...

# కళ్యాణదుర్గంలో పోటెత్తిన ఓటర్లు

**-గతంలో ఎన్నడూలేని విధంగా ఓటింగ్ సరళి**
**-ఉదయం నుండి బారులు తీరిన ఓటర్లు**
**-ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు,యువతులు**
**-సాయంత్రం 6 గంటలు దాటినా బారులు తీరిన ఓటర్లు**
**-బెస్తరపల్లిలో కారుపై వైకాపా కార్యకర్తల రాళ్లదాడి-కైరేవులో తోపులాట**
**-చెదురు,ముదురు సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతం**




ఓటు హక్కును వినియోగంచుకుంటున్న టిడిపి అభ్యర్థి అమిలినేని, వైకాకా అభ్యర్థి తలారి రంగయ్య



ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు, పోటీ పడుతున్న మహిళలు

**కళ్యాణదుర్గం, మే 13 ప్రభాతవార్త**
కళ్యాణదుర్గం నియోజకవర్గంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా ఓటర్లు మహిళలు,పురుషులు పోటీ పడినట్లుగా ఉదయం నుండే బారులు తీరి ఓటింగ్‌లో పాల్గొన్నారు. దీనికితోడు వాతావరణం కూడా సహకరించడంతో ఉదయం నుండే ఓటర్లు బారులు తీరడం విశేషం. సాయంత్రం ఆరు దాటినా పలు పోలింగ్ కేంద్రాలలో మహిళా ఓటర్లు బారులు తీరి ఉండటంతో వారందరు ఓటు వేసేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఉదయమే తెలుగుదేశం కూటమి అభ్యర్థి ఉదయమే స్థానిక ప్రాథమిక పాఠశాల(నార్తు)లో ఓటు వేసి నియోజకవర్గంలోని పోలింగ్ బూతుల పరిశీలనకు వెళ్లగా, వైకాపా అభ్యర్థి తలారి రంగయ్య అన్ని పోలింగ్ బూతులను పరిశీలించాక సాయంత్రం పోలింగ్ సమయం ముగిసే సమయంలో ఉన్నత పాఠశాల(నార్తు)లో ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. సాయంత్రం అరుగంటల వరకూ సాగిన పోలింగ్‌లో మొత్తం 2,30,785 ఓట్లలో 1,66,322 ఓట్లు పోల్ కాగా 72.07 శాతం నమోదు అయినట్లు ఎన్నికల అధికారి పేర్కొంటున్నారు. అయితే సాయంత్రం 6 దాటినా కొనసాగిన ఓటింగ్ మేరకు 80శాతం వరకూ చేరుకోవచ్చని రాజకీయ నాయకులు భావిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొంటే వారితో పాటు కళ్యాణదుర్గం పట్టణంలో కూడా ఉత్సాహంగా గతంలో ఎన్నడూ లేని విధంగా ఓటింగ్‌లో పాల్గొనడం విశేషం. ఇదిలా ఉండగా హైద్రాబాదు, బెంగళూరు, ఇతర నగరాల్లో ఉన్న ఓటర్లు భారీగా తరలివచ్చి ఓటింగ్‌లో పాల్గొనడం విశేషమైతే, విదేశాల నుండి కూడా ఓటర్లను రప్పించి ఓటు వేయించిన వైనం అకర్షిస్తోంది. ఇదిలా ఉండగా చెదురు ముదురు సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసినట్లు అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఓటింగ్ శాతం 80శాతం వరకూ ఉండే అవకావశం ఉందని, మిగతా 3 లో...

# విజయం మాదే

**- మాజీ మంత్రి పరిటాల సునీత ధీమా**
**- ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత స్పష్టంగా కనిపించింది**
**- పలు చోట్ల వైసీపీ నాయకులు అరాచకాలపై సునీత మండిపాటు**

**రామగిరి, మే 13 ప్రభాతవార్త**
రాప్తాడు నియోజకవర్గ ఓటర్లలో కచ్చితంగా చైతన్యం కనిపించిందని, ఈసారి వారు మార్పు కోరుకున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఆమె సోమవారం ఉదయం నసనకోటలో తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ధర్మవరం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌తోపాటు ఇతర కుటుంబ సభ్యులంతా క్యూలైన్‌లో నిలబడి ఓటు వేశారు. అనంతరం ఆమె నియోజకవర్గ వ్యాప్తగా పర్యటిస్తూ పోలంగ్ సరళిని పర్యవేక్షించారు. ఉదయం కొన్ని చోట్ల పోలింగ్ కేంద్రాలలో ఈవిఎం మరాయించడంపై వెంటనే జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తోపుదుర్తి, మేడాపురం, నామాల, మద్దలచెరువు, నెమలివరం తదితర గ్రామాల్లో వైసీపీ నాయకులు అరాచకాలకు పాల్పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న పరిటాల సునీత వెంటనే జిల్లా ఎస్పీ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లారు. చాలా చోట్ల పోలింగ్ నెమ్మదిగా సాగింది. దీతో ఆరు గంటల తర్వాత కూడా క్యూలైన్‌లో భారీగా జనం కనిపించారు. ప్రజలు ఒక స్పష్టమైన నిర్ణయంతో ఓటు వేశారని అన్నారు. ప్రజలు మారు ్పకోరుకుంటున్నట్లు స్పష్టంగా కనిపించిందని ఆమె అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఓటు హక్కు వినియోగించుకున్న ప్రజలదరికీ ఆమె ప్రత్యేకగా కృతజ్ఞతలు తెలిపారు.



ఓటు హక్కును వినియోగించుకుంటున్న మాజీ మంత్రి పరిటాల సునీత, శ్రీరామ్ ఇతరులు

# టిడిపి-వైసిపి వర్గీయుల ఘర్షణ

- హుస్సేన్‌పురంలో ఎంపిపి కారు అద్దాలు ధ్వంసం
- పరస్పర ఫిర్యాదులు -ఇద్దరికి తలకు గాయాలు






ఎంపిపి కారు అద్దాలను ధ్వంసం చేసిన దృశ్యం

గాయపడిన వైసిపికి చెందిన యువకుడు ►

**చిలమత్తూరు, మే 13 ప్రభాతవార్త**

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సోమవారం మండలంలో హింసాత్మక ఘర్షణతో కూడిన పోలింగ్ హుస్సేన్‌పురంలో నెలకొంది. ఉదయం పోలింగ్ ప్రారంభమై కొనసాగుతున్న తరుణంలో హుస్సేన్‌పురంలో టిడిపి, వైసిపి పార్టీలకు చెందిన వ్యక్తుల మధ్య ఘర్షణ హింసాత్మక ఘర్షణకు దారి తీసేవిధంగా తయారై పరస్పరం ఇరుపార్టీల వారు రాళ్లు రువ్వుకోగా ఎంపిపి పురుషోత్తంరెడ్డి కారు అద్దాలను ప్రత్యర్థులు ధ్వంసం చేశారు. హుస్సేన్‌పురం పోలింగ్ కేంద్రం వద్దకు వెళ్లిన వైసిపి నాయకులు అక్కడే వున్న టిడిపి నాయకుల మధ్య ఎన్నికల నేపథ్యంలో మాటల యుద్ధం కాస్త ఘర్షణకు దారి తీసిందని తెలుస్తోంది. ఈ ఘర్షణలో వైసిపికి చెందిన నవీన్ తలకు రక్తగాయమవగా టిడిపికి చెందిన బాబురెడ్డి అనే వ్యక్తి తలకు తీవ్రగాయమైంది. క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం తరలించారు. అనంతరం క్షతగాత్రులు పోలీసుస్టేషన్‌లో పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నారు. దాడి ఘర్షణ వీడియోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. హుస్సేన్‌పురం మినహాయించి మండలంలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా సాగింది.

## కొత్తచామలపల్లి బూత్‌లో కిరికిరి



తహశీల్దార్‌ను ఓటింగ్ ప్రక్రియపై ప్రశ్నిస్తున్న ఓటర్లున

**చిలమత్తూరు, మే 13 ప్రభాతవార్త**

మండలంలోని కొత్తచామలపల్లి పోలింగ్ కేంద్రంలోని పిఒ నిర్వహణ అధికారి పార్టీకి కొమ్ము కాసే విధంగా వుందంటూ కిరికిరి చేయొద్దని టిడిపి నాయకులు వాగ్వాదానికి దిగిన సంఘటన చోటు చేసుకుంది. సాయంత్రం 6 గంటలైనా పోలింగ్ ప్రక్రియ పూర్తి కాకపోవడంతో ఓటర్లు బారులు తీరడంతో కాసేపు ఓటర్లు విస్మయానికి గురయ్యారు. పరిస్థితి తెలుసుకున్న తహశీల్దార్ భాగ్యలత, ఎస్ఐ గంగాధర్‌లు ఓటర్లతో మాట్లాడి సమస్యను తెలుసుకునే ప్రయత్నం చేస్తూ నేరుగా తహశీల్దార్ భాగ్యలత పోలింగ్ కేంద్రంలోనికి వెళ్లి ఓటు వేసే ప్రక్రియ వేగవంతంగా సాగేలా సూచనలు చేస్తూ ఓటింగ్ ప్రక్రియ కొనసాగేలా చర్యలు తీసుకున్నారు. కనిశెట్టిపల్లిలో కూడా ఘర్షణ వాతావరణం నెలకొనగా పోలీసుల జోక్యంతో సద్దుమనిగింది.

## పోలింగ్ కేంద్రం వద్ద ఘర్షణ



ఇరువర్గాలను చెదరగొడుతున్న పోలీసులు

**లేపాక్షి, మే 13 ప్రభాతవార్త**

మండలంలోని చోళసముద్రం గ్రామంలో ఇరుపార్టీల నాయకుల మధ్య ఘర్షణ జరిగింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఇరుపార్టీల నాయకులను అక్కడి నుండి తరిమేశారు. వివరాలు ఇలా వున్నాయి. చోళసముద్రం పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పోలింగ్ జరుగుతున్న మధ్యాహ్నం 2 గంటల సమయంలో చిన్న తగాదా వచ్చింది. ఆ తగాదాను స్థానిక నాయకులు పరిష్కరించుకున్నారు. అయితే అనుకోని పరిస్థితుల్లో ఇరుపార్టీల నాయకులు పోలింగ్ కేంద్రం ఆవరణలోనే ఘర్షణకు తలపడ్డారు. సమాచారం అందుకున్న లేపాక్షి ఎస్ఐ గోపితో పాటు పలువురు పోలీసులు అక్కడకు చేరుకుని ఇది వర్గాల వారిని చదరగొట్టారు. దీంతో పరిస్థితి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పోలింగ్ కేంద్రంలో ఎన్నికలు సజావుగా కొనసాగాయి.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు



లేపాక్షిలో బారులు తీరిన ఓటర్లు

**లేపాక్షి, మే 13 ప్రభాతవార్త**

మండల వ్యాప్తంగా సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. చెదురు మొదురు సంఘటనల మినహా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు ఉదయం 7 నుండి రావడం ప్రారంభించారు. లేపాక్షిలో ఈవిఎం మొరాయించడంతో అరగంటసేపు ఆలస్యం కావడంతో ఓటర్లు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అదేవిధంగా మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.

## బిజెపి, టిడిపి నాయకులపై ధర్మవరం డిఎస్పీ శ్రీనివాసులు దాడి చేశారంటూ బాధితుల ఆరోపణలు

- ఘటనను తీవ్రంగా ఖండించిన ఎన్డీఏ అభ్యర్థి సత్యకుమార్ యాదవ్

**ధర్మవరం, మే 13 ప్రభాతవార్త**

ధర్మవరం పట్టణంలోని 27వ వార్డులో సోమవారం సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న సందర్భంలో డిఎస్పీ శ్రీనివాసులు టిడిపి, బిజెపి నాయకులపై తీవ్రంగా లాఠీ చార్జీ చేశారని టిడిపి, బిజెపి నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మొదట్లో స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి పోలింగ్ బూత్‌లో వచ్చినప్పుడు దాదాపు 20 మది వారి వెంట పోలింగ్ బూత్‌లో వెళ్లడం జరిగిందని, అప్పుడు డిఎస్పీ శ్రీనివాసులు అక్కడే ఉ న్నా కూడా ఏ మాత్రం మాట్లాడలేదని, తదుపరి ఎన్డీఏ కూటమి అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ ఇక్కడికి రాగా వారి వెంట తాము అతి కొద్ది మంది పోలింగ్ బూత్‌కు వెళ్లడం జరిగిందని, వారు వెళ్లిన తర్వాత దాదాపు పది మంది పైన డిఎస్పీ శ్రీనివాసులు అతి దారుణంగా లాఠీచార్జి చేయడం జరిగిందని తెలిపారు. తాము ఫ్రెండ్లీగాని వైఎస్ఆర్‌సిపి టిడిపి ఏజెట్లు ఉన్నామని, వారు ఎందుకు మాపై దాడి చేశారో మాకు అర్థం కాలేదని, ఉద్దేశ్యపురంగా మాపైన దాడి చేయడం జరిగిందని, వారిపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ముగిసిన పోలింగ్

ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు






ఎన్నికల పోలింగ్ సరళి దృశ్యాలు

**కంబదూరు, మే 13 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్‌లో సోమవారం జరిగిన నాలుగో దశ సార్వత్రిక ఎన్కిల్లో భాగంగా కంబదూరు మండల వ్యాప్తంగా పోలింగ్ ముగిసే సమయానికి 89శాతం పైగా పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల నిర్వహణ అధికారులు మీడియాకు తెలియజేశారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటలకు మండల వ్యాప్తంగా ఓటర్లు క్యూ లైన్‌లో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు హక్కును తొలిసారి వినియోగించుకున్న యువకులు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు ద్వారా నాయకులకు ఎన్నుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అయితే పోలింగ్ ముగిసే నిర్దిష్ట సమయానికి పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఓటర్లకు ఓబిగానిపల్లి, పాళ్లురు పలు గ్రామాలలో ఓటు హక్కును వినియోగించుకునేందుకు అధికారులు అవకాశం కల్పించారు. మండలంలో అక్కడక్కడ గొడవలు చోటు చేసుకున్నప్పటికీ పోలీసులు చోద్యం చేసుకోవడంతో సర్దుమనిగాయి. జూన్ 4న ఎన్నికల ఫలితాల కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు.

## ప్రశాంతంగా పోలింగ్

- 155వ బూత్‌లో 91 శాతం



వృద్దురాలిని ఓటు వేయించి తీసుకొస్తున్న దృశ్యం

**అగళి, మే 13 ప్రభాతవార్త**

అగళి మండలంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మొత్తం మండలంలో 26,906 మంది ఓటర్లు ఉన్నారు. 31 బూతులు ఉన్నాయి. అగళి పంచాయితీ పరిధిలో పోలింగ్ శాతం బాగా నమోదైంది. మొత్తం మండల వ్యాప్తంగా ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. అగళి పంచాయితీకి చెందిన 155వ బూత్‌లో 1190 మంది ఓట్లు ఉండగా 1050 ఓట్లు పోలయ్యాయి. ఈ బూత్‌లో ఓటర్లు బాగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. 91 శాతం ఈ బుతులో పోలింగ్ జరిగింది. అదే విధంగా 153 బూతులో 777 ఓట్లు ఉండగా 674 ఓట్లు పోలయ్యాయి. ఆ బూతులో 86.74 శాతం పోలింగ్ జరిగింది. 153ఎ బూత్‌లో 784 ఓట్లకుగాను 676 ఓట్లుపోలయ్యాయి. 86.22 శాతం పోలింగ్ జరిగింది. 154వ బూత్‌లో 11,072 ఓట్లకుగాను 1016 ఓట్లు పోలయ్యాయి. ఇక్కడ 86 శాతం ఓటు పోలింగ్ జరిగింది. మధూడి పంచాయితీ పరిధిలో 140, 141, 142 పోలింగ్ బూత్‌లో వరుసగా 791, 768, 707 ఓట్లు పోలయ్యాయి. వరుసగా 792, 918, 778 ఓట్లకు ఇలా పోలింగ్ జరిగింది. అదే విధంగా కొమరేపల్లిలో 132వ బూత్‌లో 627 ఓట్లకుగాను 586 ఓట్లుపోలయ్యాయి, 92 శాతంపోలింగ్ జరిగింది. కొమరేపల్లి గొల్లహట్టిలో 803కుగాను 725 ఓట్లు పోలయ్యాయి. 90 శాతం పోలింగ్ జరిగింది. అదే విధంగా ఆలూడిలో 134 బూతులో 818 ఓట్లకుగాను 727 ఓట్లు పోలయ్యాయి. అక్కడ 88.87 శాతం పోలింగ్ జరిగింది. 134ఎ ఆలూడి బూత్‌లో 756 ఓట్లకుగాను 661 పోలయ్యాయి. 87.43 శాతం పో లింగ్ జరిగింది. అదే విధంగా అల్లికెరలో 135 బూత్‌లో 850కిగాను 769 పోలయ్యాయి. 86 శాతం పోలింగ్ జరిగింది. 136 అల్లికెర బూత్‌లో 450కి గాను 392 అక్కడ 80 శాతం పోలింగ్ జరిగింది. 138 అల్లికెర బూత్‌లో 650కిగాను 600 ఓట్లు పోలయ్యాయి.అక్కడ 90 శాతం పోలింగ్ జరిగింది. 140 మధూడి బూత్‌లో 892కుగాను 791 పోలయ్యాయి. అక్కడ 89 శాతం పోలింగ్ జరిగింది. 141 మధూడి బూత్‌లో 918కిగాను 832 ఓట్లు పోలయ్యాయి. అక్కడ 91 శాతం పోలింగ్ జరిగింది. 142 మధూడి బూత్‌లో 778కిగాను 707 ఓట్లు పోలై 92 శాతం పోలింగ్ జరిగింది. 144 పి బ్యాడిగెర బూత్‌లో 748కిగాను 647 పోలయ్యాయి. 86.5 శాతంపోలింగ్ జరిగింది. 145 బ్యాడిగెర బూత్‌లో 614 ఓట్లకుగాను 501 బూత్‌లో పోలయ్యాయి. 83శాతం, 146 బ్యాడిగెరలో 769కిగాను 681 పోలయ్యాయి. 82 శాతంపోలింగ్ జరిగింది. నర్సాంబూది 147, 985 ఓట్లకుగాను 930 పోలయ్యాయి. 93 శాతం పోలింగ్ జరిగింది. 148 నర్సాంబూదిలో 785 ఓట్లకుగాను 708 ఓట్లు పోలయ్యాయి. 90శాంత పోలింగ్, రామణపల్లిలో 93 శాతం 150 రామణపల్లిలో 92 శాతం పోలింగ్ జరిగింది. మొత్తం మండల వ్యాప్తంగా 75 శాతం పైగా పోలింగ్ కడపటి వార్తలు అందే సరికి జరిగింది. పోలింగ్ జరిగిన ఈవిఎంల మొత ం లేపాక్షి బిట్స్ కాలేజీకి తరలిస్తున్నట్లు ఎ న్నికల అధికారి వెంకటేశ్వరరావు తె లిపారు. జూన్ 4వ తేది పోలింగ్ కౌంటింగ్ జరగనున్నట్లు తెలిపారు. పిఓ మల్లికార్జున, వెంకటేశ్వర్లు, జనార్ధన్, హరిబాబు ఉన్నారు. ఎస్ఐ వీరేష్, సిబ్బంది గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. యువత, రైతులు, వృద్దులు, మహిళలు, వయస్సు పైబడిన వారు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.

## పలు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతం



పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ఓటర్లు

**గుంతకల్లు, మే 13 ప్రభాతవార్త**

గుంతకల్లు నియోజకవర్గం వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల పోలింగ్ పలు ఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసింది. సోమవారం ఉదయం 7 గంటలకే పోలింగ్ ప్రారంభమైంది. ఉదయమే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. గుత్తి మండలంలో టిడిపి అభ్యర్థి గుమ్మనూరు జయరాం సోదరుడు నారాయణ, వైసిపి అభ్యర్థి వై.వెంకటరామిరెడ్డి అల్లుడు మంజునాథరెడ్డి మధ్య, గుంతకల్లు పట్టణంలోని మిల్ కాలనీలో టిడిపి నాయకులు బాలచంద్ర, వైసిపి నాయకులు జయచంద్రారెడ్డిల మధ్య కొంత వాగ్వివాదం చోటు చేసుకున్నా అధికారులు సర్ది చెప్పి గొడవ సద్దుమనిగించారు.

ఈ ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని చెప్పాలి. నియోజకవర్గం పరిధిలో మొత్తం 2,70,648 మంది ఓటర్లు వున్నారు. 276 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అందిన సమాచారం మేరకు సాయంత్రం 5.30 గంటల సమయానికి 1,71,549 ఓట్లు పోలు కాగా 63.38 శాతం పోలింగ్ నమోదైంది. పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.

# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించి జిల్లా ఎస్‌పి



సమస్యాత్మక పోలింగ్‌కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

**పుట్టపర్తి, మే 13, ప్రభాతవార్త**

2024 సార్వ త్రిక ఎన్నికల జరుగుతున్న వేళ సోమవారం శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి జిల్లాలోని పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ సంర్భంగా అక్కడి బందో బస్తు ఏర్పాట్లు, క్యూలైన్లను పరిశీలించి ఎలాంటి అల్లర్లు జరగకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 100 మీటర్ల పరిధిలో ఎవరూ గుంపులుగా ఉండకుండా చూసుకోవాలని, సెల్‌ఫోన్లతో ఓటర్లను పోలింగ్ కేంద్రంలోకి అనుమతించరాదని, ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండాచూసుకవాలని ఆదేశించారు. ఎన్నికలు ముగిసిన అనంతరం ఈవిఎం, వివిపాట్ తదితర సామాగ్రిని స్ట్రాంగ్ రూమ్ వద్దకు చేర్చేవరకు బందోబస్తు అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే శ్రీసత్యసాయి జిల్లా కేంద్రంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి పోలింగ్ కేంద్రాల నుండి ఎన్నికల ప్రక్రియను జిల్లా ఎస్‌పితో పాటు అబ్జర్వర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ముఖ్యంగా ఎస్‌పితో జిల్లా ఎన్నికల అబ్జర్వర్లు పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న ఓటింగ్ సరళిని, పరిస్థితులను అక్కడే ఉండి తెలుసుకొని అప్రమత్తం చేశారు. జిల్లా అదనపు ఎస్‌పి ఎన్.విష్ణు పర్యవేక్షణలో డిఎస్‌పి, సిఐలు, జిల్లా పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు పోలింగ్ కేంద్రాల ఓటింగ్ సరళి పోలింగ్ కేంద్రాలలో ఎక్కడ సమస్యలు ఉత్పన్నమైన వెంటనే వాటిని పరిష్కరిస్తూ ఎన్నికలు సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకున్నారు. జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎటువంటి గోడవలు,అల్లర్లు జరగకుండా కేంద్ర సాయుధ బలగాలతో పాటు జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్టంగా పని చేసింది. ఒకటి రెండు చెదురుముదరు ఘటనలుతప్పిస్తే ఎటుంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.

# పోటెత్తిన ఓటర్లు

- ఉత్సాహంగా తరలివచ్చిన యువత, వృద్దులు, మహిళలు
- స్వల్ప ఉద్రిక్తత మినహా పోలింగ్ ప్రశాంతం
- మండలంలో 83 శాతం పోలింగ్



బత్తలపల్లిలో ఉదయాన్నే బారులు తీరిన ఓటర్లు



పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షిస్తున్న జిల్లా పోలింగ్ అబ్జర్వర్

**ధర్మవరం రూరల్, మే 13 ప్రభాతవార్త**

సార్వత్రిక ఎన్కిల పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో అధికారులు పోలీస్ సిబ్బంది రాజకీయ పార్టీల నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. సోమవారం మండలంలో జరిగిన ఎన్నికలు సాయంత్రం 6 గటల వరకు పోలింగ్ నిర్వహించారు. మండల వ్యాప్తంగా పోలింగ్ చెదురు ముదురు సంఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసింది.

మండలంలో 42 పోలింగ్‌బూతులు ఏర్పాటు చేయగా 32,657 ఓటర్లు ఉన్నారు. సాయంత్రం 6 గంటలకు వరకు 27,201 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల వ్యాప్తగా 83 శాతం పోలింగ్ నమోదైనట్లు మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్‌నాయక్ పేర్కొన్నారు. మండలంలోని డి.చెర్లోపల్లి, దంపెట్ల, ఎం.చెర్లోపల్లి, వెంకటగారిపల్లి గ్రామాల్లో స్వల్ప ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో పోలీసులు కేంద్ర బలగాలతో ఇరు వర్గాలను చెదరగొట్టారు. మండలంలోని ఆరు అత్యంత సమస్యాత్మకగ్రామాలలో కేంద్ర బలగాలతోపాటు జంబ్లింగ్ విధానంలో జిల్లాలోని పోలీసులను నియమించడంతో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నివారించగలిగినట్లు తెలుస్తోంది. జిల్లా పోలీస్ అబ్జర్వర్ రాహుల్ దేవ్ సింగ్ బత్తలపల్లిలోని పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించారు. పోలింగ్ మండలంలో చెదురు ముదురు సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## పుట్టపర్తి నియోజకవర్గంలో ఉత్సహంగా ఓట్ల పండుగ

-రాత్రి వరకు బారులు తీరిన ఓటర్లు
- గతంలో కంటే పెరిగిన ఓటింగ్ శాతం
- చదురు ముదరు సంఘటనలు మినహా ప్రశాంతంగా పోలింగ్



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి,

**పుట్టపర్తి రూరల్ మే 12 ప్రభాతవార్త**

పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా సోమవారం పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.అక్కడక్కడా చెదురు ముదురు సంఘటనలు మినహా ఎక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొనలేదు.కొన్ని పోలింగ్ బూతుల్లో సరైన పోలీస్ బందోబస్తు లేకపోవడంతో పోలింగ్ చాలా ఆలస్యంగా కొనసాగింది.పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోని పుట్టపర్తి మున్సిపాలిటీ తోపాటు ఆరు మండలలోని 241 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగింది.ఈ పోలింగ్ ప్రక్రియలో నియోజకవర్గ వ్యాప్తంగా 1156 మంది పోలింగ్ సిబ్బంది విధులు నిర్వహించారు.ఈ పోలింగ్‌లో 2,11,062 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉండగా అందులో ఎన్నికల సమయం ముగిసే సమయానికి 75.22% ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.కొన్ని పోలింగ్ కేంద్రాలలో సమయం ముగిసినప్పటికే క్యూలైన్లల్లో ఉన్న ఓటర్లకు పోలింగ్ అధికారులు రివర్స్ నెంబరింగ్ విధానంలో స్లిప్పులను అందజేసి పోలింగ్‌ను రాత్రి వరకు కొనసాగించారు.అనంతరం జరిగిన పోలింగ్‌లో మరింత శాంతం పెరిగే అవకాశం ఉంది.పోలింగ్ సరళిని టిడిపి,వైసిపి అభ్యర్థులు పోలింగ్ బూతులకు వచ్చి పరిశీలించారు.గతంలో ఎన్నడూ లేని విధంగా భారి స్థాయిలో ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలివిచ్చి ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా జరగడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.రెండు పార్టీ నాయకులు గెలుపై ధీమా వ్యక్తం చేశారు.

## ముగిసిన ఓటింగ్ ప్రక్రియ



ఓటు హక్కును వినియోగించుకున్న యువత

**శెట్టూరు, మే 13 ప్రభాతవార్త**

శెట్టూరు మండల వ్యాప్తంగా, ఈ రోజు జరిగినటువంటి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మండల వ్యాప్తంగా అక్కడక్కడ చెదురు అల్లర్లు తప్ప ప్రశాంతంగా జరిగిందని స్థానిక ఎన్నికల అధికారులు తెలియజేశారు. మొత్తం 16 పంచాయితీ ఎన్నికల ప్రక్రియ అధికారుల పర్యవేక్షణలో ప్రశాంతంగా ముగిసిందని, ఈసారి మొదటిసారిగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు మండుటెండను సైతం లెక్క చేయకుండా యువతి యువకులు పోటీపడి క్యూలో నిల్చుని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

మధ్యాహ్న వేళలో కనీసం నీటి వసతి లేక అక్కడక్కడ ఓటర్లు చాలా ఇబ్బంది పడ్డారు. కొన్ని కొన్ని చోట్ల ఓటర్లకు ఎండ నుంచి ఉపశమనం కలిగించేందుకు టెంటు వేయకుండా నిర్లక్ష్యం వహించిన ఎన్నికల సిబ్బంది, అయినా కూడా అవి ఏమీ లెక్క చేయకుండా తమ ఓటు హక్కుని వినియోగించుకోవడమే తమ ఉద్దేశం అనే విధంగా తండోప తండాలుగా వచ్చి ఉత్తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ప్రశాంతంగా సార్వత్రిక ఎన్నికల పోలింగ్

- పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ట్రాన్స్కో ఎస్సి లక్ష్మి లావణ్య,డిఎస్పి బాజిజాన్ సైదా.
- సిఐ సుబ్బారాయుడు ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు.



బారులు తీరిన ఓటర్లు



**గోరంట్ల మే 13 ప్రభాతవార్త**

సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో భాగంగా గోరంట్ల మండలంలో నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.ఎలాంటి చదురు ముదురు సంఘటనలు జరగకుండా ఘర్షనలకు తావు ఇవ్వకుండా జిల్లా ఎస్పి మాధవరెడ్డి,ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు.ఈ సందర్బంగా పోలింగ్ కేంద్రాలను ట్రాన్స్‌కో ఎస్పి లక్ష్మి లావణ్యతో పాలు పెనుకొండ డిఎస్పి బాజిజాన్ సైదా ఆకస్మిక తనిఖి నిర్వహించారు. అదే విధంగా సిఐ సుబ్బరాయుడు ప్రత్యేక మొబల్ టీంను ఏర్పాటు చేసి మండలంలోని పోలింగ్ కేంద్రాలను ప్రశాంతంగా జరిగేలా చర్యలు చేపట్టారు. పొలింగ్ కేంద్రాల వద్ద పోలిస్ సిబ్బంది ఎలాంటి ఘర్షనలకు తావు ఇవ్వ కుండా ఓటర్లను మహిళలను,పురుషులను,వేరువేరుగా ఓటు హక్కు సద్వి నియోగం చేసుకునేలా చర్యలు చేపట్టారు.ఆదేవిధంగా గోరంట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన (సఖి) మహిళా మోడల్ పోలీంగ్ స్టేషన్‌లో మహిళలు వికలాంగులు తమ ఓటు హక్కును ఆనందనంగా వినియోగించుకున్నారు. మండల ఏఇఆర్‌ఓలు, తహసిల్ధార్‌లు,ఆక్బల్ భాషా మరియు ఎంపిడిఓ సుధాకర్ వారి సిబ్బందితో ఎన్నికల పోలింగ్‌కు అవసరమైన ఏర్పాట్లను నిర్వహించారు. అలాగే వైద్య సిబ్బంది కూడా క్యాంపులను ఏర్పాటు చేశారు.ఆరు గంటలలోపు క్యూలైన్‌లో ఉన్న ఓటర్లకు టోకెన్‌లను పంపిణిచేసి ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు చర్యలు చేపట్టారు.పలేరు,వెంకటరమణపల్లిలో రాత్రి వరకు పోలింగ్ కొనసాగింది.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు....



డి.హీరేహాళ్‌లో బారులు తీరిన ఓటర్లు

**డి.హీరేహాళ్, మే 13 ప్రభాతవార్త:**

సోమవారం 13న జరిగిన సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. డి.హీరేహాళ్ మండలంలో 16పంచాయితీల పరిధిలో 43బూతుల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల పరిధిలో 36,853మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. మండల పరిధిలోని పాతహడిగిలిలో ఈవిఎం మోరాయించి గంటకు పైగా పోలింగ్ ఆగిపోయింది. మండల పరిధిలోని హెచ్ఎస్ తాండలో వైసీపీ, తెదేపా వర్గాల మధ్య వివాదం చోటు చేసుకోవడంతో ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి, ఎఎస్సై రామోహన్ సకాలంలో సంఘటనా స్థలానికి చేరుకొని ఇరువర్గాలకు నచ్చచెప్పి పోలింగ్ జరిగేలా చర్యలు చేపట్టారు. మండలపరిధిలోని గొడిశెపల్లి, మురడి, మలపనగుడి, మడెనహాళ్లి,జాజరకల్లు, పులకుర్తి తదితర గ్రామాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. వాతావరణం సహకరించడంతో చల్లటి వాతావరణంలో ఓటర్లు సంతోషంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

03ATP13_03ATP13.qxd 14-05-2024 AM 12:24 Page 1



# చెదురు ముదురు సంఘటనలతో ముగిసిన పోలింగ్
## - బుక్కరాయసముద్రం మండలంలో 75 శాతం పోలింగ్

బుక్కరాయసముద్రం మే 13 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండలంలో 75 శాతం పోలింగ్ నమోదు అయింది ఉదయం నుండినే ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటర్లు బారు లుతీరారు, మండల వ్యాప్తంగ 64 పోలింగ్‌బూతులను ఏర్పాటు చేశారు. అధికశాతం మహిళా ఓటర్లు ఓటుహక్కువినియోగిం చుకున్నారు. కొందరికి ఓటరు స్లిప్పులు అందక ఓటర్లు తికమకపడ్డారు ఉదయం వాతావరణం అనుకూలంగ ఉండడంతో ఓటుహక్కు వినియోగించుకోవడానికి అధిక సంఖ్యలో ఓటర్లు బారులు తీరారు. రెడ్డిపల్లి, బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో టిడిపి వైసీపీల మధ్య ఓటర్లను ప్రబావితం చేస్తున్నారని, ఇరు వర్గాలు మధ్య మాటల యుద్దం జరిగింది, పోలీసులు రావడంతో ఇరు వర్గాలను చెదరగొట్టారు. గోవిందపల్లి, నీలాంపల్లి, జంతులూరు, బికొత్త పల్లి గ్రామాల్లో ఇవియంలు మెరాయించడంతో పోలింగ్ సాయింత్రం 6 దాటినా కొనసాగుతూనే ఉంది. ఆలస్యంగా పోలింగ్ ముగిసి నది. అనంతరం చెదురు మెదురు సంఘటన లతో పోలింగ్ ప్రశాంతంగా ముగినందుకు అదికారులు ఊపిరి పీల్చుకున్నారు. పోలింగ్ బూతుల వద్ద ఎలాంటి అవాం చనీయ సంఘటనలు జరగకుండ ముందుజాగ్రతగా పోలీసులు గట్టి బందోబ స్తునిర్వహించారు.


బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో బారులు తీరిన ఓటర్లు

# ప్రశాంతంగా సాగిన ఎన్నికలు

అనంతపురం రూరల్, మే 13ప్రభాతవార్త:

రాప్తాడు నియోజకవర్గంలో అనంత రూరల్ మండలంలో దాదాపుగా 84 వేల ఓట్లు ఉండగా 88 పోలింగ్ కేంద్రాలు అధికారులు ఏర్పాటు చేయడంతో 88 పోలింగ్ కేంద్రాల్లో ప్రజలు, సర్పంచులు, ఎంపిటిసిలు, డైరెక్టర్లు, మండల కన్వీనర్లు, నాయకులు వారి ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం ఉదయం 6 గంటల నుంచే ప్రజలు బారులుతీరి క్యూలైన్‌లో నిలుచుని వారి ఓటు హక్కును వినియోగించు కోవడంతో ఎన్నికలు సజావుగా సాగిపోయ్యాయి. ఎన్నికలు సజావుగా సాగడానికి అధికారులు, పోలీసులు తగిన చర్యలు తీసుకోవడం జరిగింది. కురుకుంట పంచాయితీ లోని పోలింగ్ కేంద్రాలను రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సందర్శించి ఎన్నికలు ఏవిధంగా సాగుతున్నాయి ఎంత శాతం పోలింగ్ నమోదు అయిందని అడిగి తెలుసుకున్నారు. అలాగే మాజీ మంత్రి పరిటాల సునీత, యువ నాయకుడు పరిటాల శ్రీరామ్ పాపంపేటలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఇక్కడ ఎన్నికలు ఏవిధంగా జరుగుతున్నాయి ఏలాంటీ సంఘటలు జరగాలే దుకద అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపుగా 7 గంటలకు 75 శాతం ఓటింగ్ నమోదు అయినట్లు ఇంక కొన్ని గ్రామాల్లో పోలింగ్ కొనసాగుతున్నట్లు అధికారులు తెలియజేశారు.


కురుకుంట పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి


పాపంపేట పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన మాజీ మంత్రి పరిటాల సునీత

# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

శింగనమల, మే 13 ప్రభాతవార్త

సాధారణ ఎన్నికల్లో భాగంగా సోమవారం మండల వ్యాప్తంగా ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. వాతావరణం చల్లగా ఉండటం వల్ల ఓటర్లుకూడా అధిక సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు విచ్చేశారు. క్యూలైన్‌లోనే ఉండి తమ ఓ టు హక్కును వినియోగించుకున్నారు. ఇతర ప్రాంతాల్లో ఉ న్న వారు సైతం పెద్ద ఎత్తున ఓటు వినియోగించుకునేందుకు విచ్చేశారు. గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పకడ్బందీగా చర్యలు తీసు కున్నారు. అ క్కడక్కడ కొద్ది సేపు ఈవిఎంలు మొరా యించినప్పటికీ అధికారులు వాటిని పరిశ్రలించి అందుబాటులోకి తీసుకొచ్చారు. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజినేయులు తన ఓటు హక్కును తన సొంత గ్రామమైన పి.బండమీదపల్లి గ్రామ ంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయన బండ మీదపల్లి, పెరవళి, సోదన పల్లి, జులా కాలువ గ్రామాల్లో పోలింగ్ సరళిని సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి పరిశీలించారు. రాత్రి 8 గంటల సమయానికి 84.45 శాతం నియో జకవర్గ వ్యాప్తంగా పోలింగ్ నమోదైనట్లు ఆర్ఓ వెన్నెల శ్రీను తెలిపారు. ఉమ్మడి అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో జరుగుతున్న పోలింగ్ సరళిని పరిశీలించారు.


ఓటు హక్కు వినియోగించుకున్న వైఎస్ఆర్‌సిపి ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజినేయులు


పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న టిడిపి అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ

# తోపుదుర్తిలో ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే

అనంతపురం, మే 13 ప్రభాతవార్త బ్యూరో

రాప్తాడు ఎమ్మెల్యే సొంత గ్రామమైన తోపుదుర్తి గ్రామంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉదయాన్నే ఎమ్మె ల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, తోపుదుర్తి నయనతారెడ్డి పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఓటర్ల ందరూ తమ విలువైన ఓటును సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.



ఓటు హక్కును వినియోగించుకున్నట్లు చూపుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ←

ఓటు హక్కును వినియోగిం చుకున్నట్లు చూపుతున్న ఎమ్మెల్యే సోదరుడు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి దంపతులు →



## ఓటుహక్కు వినియోగించుకున్న జడ్పీటీసీ

బుక్కరాయసముద్రం, మే 13 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల జడ్పీటీసీ నీలం భాస్కర్ ఆయన సతీమని పసులూరు గ్రామ పంచాయితీలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. పసులూరు పంచాయితీలో రెండు పోలింగ్ బూతులను ఏర్పాటు చేశారు. అక్కడ ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండ చూడాలని సంబందిత ఎన్నికల అదికాలరు అడిగి తెలుసుకున్నారు.


ఓటుహక్కు వినియోగించుకున్న జడ్పీటీసీ

## సాయిట్రస్ట్ ఆధ్వర్యంలో విజయవంతంగా పిడబ్ల్యుడి సేవలు

అనంతపురం ఓల్డ్‌టౌన్, మే 13 ప్రభాతవార్త

అనంతపురం నియోజకవర్గం పరిధిలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పిడ బ్ల్యుడి సేవలను సాయి ట్రస్ట్ గత మూడు మార్లు జరిగిన ఎన్నికల్లో నిర్వ హిస్తున్నారు. సాయి ట్రస్ట్ ద్వారా దాదాపు వంద మంది స్వచ్ఛంధ సేవకులు వారి కొరకు ఏర్పాటు చేసిన వాహనాల్లో పోలింగ్ కేంద్రం వరకు తరలించి వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఏర్పాటు చేశారు. అనంతపురం నియోజకవర్గం పరిధిలో దాదాపు 2895 మంది శారీరక, మానసిక దివ్యాంగులు, మూగ, చెవిటి, అంధులు, వృద్ధులను గుర్తించి వారికి సంబంధించిన వివరాలను సాయిట్రస్ట్‌కి అందచే శారు. ప్రతి సాయి స్వచ్ఛంధ సేవకుడు 25 నుండి 30 మంది వరకు దివ్యాంగులకు సహాయ సహకారాలు అందించారని అందులో అంధుల కొరకు బ్రెయిలీ లిపిలో వారి వివరాలను ఒక్కొక్క అంధునికి విడివిడిగా ఏర్పాటు చేశారు. దాదాపు 2 వేల మందిక పైగా వ్యక్తులను పిడబ్ల్యుడి సేవలను సాయి ట్రస్ట్ తరుపున అందచేశామని ట్రస్ట్ అధ్యక్షులు విజయసాయికుమార్ తెలిపారు.


వీల్‌చైర్‌లో పోలింగ్ కేంద్రానికి తీసుకెళుతున్న దృశ్యం

## ప్రశాంతంగా ఎన్నికలు..

( **మొదటి పేజీ తరువాయి** ) ఓట్లు బారులు తీరు ఉన్నారు. నియోజకవర్గంలో మహిళలు అధిక సంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఏ బూతులో చూసి క్యూల్లో మహిళా ఓట ర్లు అధిక సంఖ్యలో ఉన్నారు. ముస లివారు సైతం ఓటు వేయడానికి ఉత్స హంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చారు. పెనుకొండ మండలం మునిమడుగులో నడవలేని స్థితిలో ఉన్న వృదు ్ధరాలు ట్రైసైకిల్లో పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేశారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సవిత పెనుకొండలో వజ్రాల పేటపోలింగ్ బూత్‌లో ఓటు వేశారు. అదేవిధంగా వైఎస్సా ఆర్‌సీపీ అభ్యర్థి ఉషశ్రీ దంపతులు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరసింహులు గోరంట్ల మండలం పాలసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో ఓటు వేశారు. అభ్యర్థులు నియోజకవర్గంలోని పలు పోలింగ్ బూతులను పరిశీలించారు. పోలింగ్ సరళిపై ఆయా పార్టీల నాయకులను అడిగి తెలుసుకున్నారు.


ట్రైసైకిల్‌లో ఓటు వేసి వస్తున్న వృద్ధురాలు

## ఓటు హక్కు వినియోగించుకున్న సునయరెడ్డి

అనంతపురం, మే 13 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా విద్యారణ్య నగర్ పోలింగ్ బూత్‌లో డియర్ ఉ మ ఫేమ్ హీరోయిన్ సునయరెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. హైదరాబాద్ నుంచి బాధ్యతగా వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం సుమయరెడ్డి మాట్లాడుతూ.. రాజ్యాంగ బద్ధంగా మనకు సంక్రమించిన ఓటు హక్కును ప్రతీ ఒక్కరు వినియో గించుకోవాలన్నానరు. ప్రతి ఓటు అనేది వజ్రాయుధం ద్వారా తమ ఐదేళ్ల భవిష్యత్తును నిర్ణయించు కోవాలన్నారు. ఓటును దుర్వినియోగం చేసుకోకుండా స్వచ్ఛందంగా ఓటు వేయాలని కోరారు. అనంతరం సుమయరెడ్డితో స్థానికులు సెల్ఫీలు దిగారు.


ఓటు హక్కు వినియోగించుకున్నట్లు చూపుతున్న సునయరెడ్డి

## రాప్తాడులో భారీ పోలింగ్
### - అనంతపురం అర్బన్‌లో తగ్గిన పోలింగ్

అనంతపురం మే 13 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో భారతా పోలింగ్ శాతం నమోదు కాగా అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో పోలింగ్ శాతం తగ్గింది. రాత్రి 8 గంటల వరకూ అందిన సమాచారం ప్రకారం రాప్తాడు నియోజకవర్గంలో 81.40 శాతం, అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో 79 శాతం, ఉరవకొండ నియోజకవర్గంలో 80 శాతం ఓట్లు పోలయ్యాయి. అదే విధంగా రాయదుర్గం నియోజకవర్గంలో 77.6 శాతం, గుంతకలు నియోజకవర్గంలో 77.58 శాతం, తాడిపత్రి నియోజకవర్గంలో 77.58 శాతం, శింగనమల నియోజకవర్గంలో 80.23 శాతం ఓట్లు పోలయ్యాయి.

## ముదిగుబ్బ మండలంలో ప్రశాంతంగా పోలింగ్ - 80 శాతం పోలింగ్ నమోదు
### - అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు - పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్‌పి మాధవరెడ్డి

ముదిగుబ్బ, మే 13 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ చెదురుమొదురు సంఘటనలు లేకుండా ప్రశాంతంగా జరిగింది. మండల వ్యాప్తంగా 80 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఎప్పుడూ లేని విధంగా ఉదయం 8 గంటలకే ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరి కనిపించారు. మధ్యాహ్నాం 2 గంటల ప్రాంతంలో సత్యసాయి జిల్లా ఎస్‌పి మాధవరెడ్డి మండల కేంద్రంలోని బాలికల పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం అక్కడే విధులు నిర్వహిస్తున్న సిఐ యతేంద్రతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సిఐ యతేంద్ర ఎక్కడా ఏ పార్టీ వారు కూడా ఓటర్లను ప్రలోభాలకు గురిచేయకుండా గట్టి చర్యలు చేపట్టారు. అంతేకాకుండా 62వ పోలింగ్ కేంద్రం వద్ద వైసిపి, టిడిపి నాయకుల మధ్య చిన్నపాటి ఘర్షణ చోటు చేసుకోవడంతో వెంటనే సిఐ యతేంద్ర అక్కడికి చేరుకుని ఇరువర్గాల వారిని చెదరగొట్టారు. అయితే జొన్నలకొత్తపల్లిలో టిడిపి, వైసిపి వర్గీయుల మధ్య స్వల్ప తగదా నెలకొనడంతో ఇరువర్గాలు బాహాబాహికి తలపడ్డాయి. అయితే ముదిగుబ్బ రూరల్ సిఐ కృష్ణంరాజునాయక్ అక్కడికి చేరుకుని ఇరువర్గాలను పిలిపించి గట్టి హెచ్చరికలు చేశారు. అంతటితో సమస్య సద్దుమనిగింది. మండలంలోని పొడరాళ్లపల్లి గ్రామంలో ఒక ఆకతాయి చేష్టకు పోలింగ్ అయిపోయే సమయంలో ఇరు వర్గాలు దూషణకు దిగాయి. వెంటనే స్పం దించిన పట్నం ఎస్ఐ ఇరువర్గాలను చెదరగొట్టి పోలింగ్ పూర్తయ్యే వరకు అక్కడే వుండి ఎలాంటి సమస్య లేకుండా చర్యలు చేపట్టారు. పోలింగ్ సమయంలో ఓటర్లు ఎ లాంటి సమస్య లేకుండా ప్రశాంతంగా తమ ఓటు హక్కును వి నియోగించుకున్నారు. అయితే మహి ళలు భారీ ఎత్తున ఓటు హక్కును వినియోగించుకునేందుకు తరలివచ్చారు. పోలింగ్ ప్రశాంతంగా ముగి యడంతో అధికారులు ఊపిరిపీల్చుకు న్నారు.

# అనంతలో పలు చోట్ల హింసాత్మకం

( **మొదటి పేజీ తరువాయి** ) ఆ పోలింగ్ కేంద్రం వద్దకు చేరుకున్న నేపథ్యంలో టిడిపి, వైసీపీ వర్గాలు పరస్పరం రాళ్ల దాడులు చేసుకున్నాయి. ఈ రాళ్ల దాడుల్లో బిఎస్ఎఫ్ జవాన్‌కు తలకు గాయం అయినట్లు ఇరు వర్గాల వారి కార్ల అద్దాలు పగిలినట్లు తెలివచ్చింది. ఈ సంఘటన జరిగిన వెంటనే జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఇరు వర్గాలపై పోలీసులు లాఠీ చార్జీ చేయడంతో పరిస్థితి సర్దు మనిగింది. అదే విధంగా హిందూపురం నియోజకవర్గం చిలమత్తూరు మండలంలోని హుస్సేనాపురంలో టిడిపి, వైసీపీ కార్యకర్తల మధ్య గొడవ జరిగింది. ఈ సంఘటనలో వైసీపీ నేత పురుషోత్తం రెడ్డి తలకు తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటనలో రెండు స్కార్పియో వాహన అద్దాలు పగలగొట్టినట్లు సమాచారం. కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పి మండలం బెస్తరపల్లిలో కూడా టిడిపి, వైసీపీ కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు సమీప బంధువు ధర్మతేజకు సంబంధించిన కారు అద్దాలను వైసీపీ వర్గీయులు పగలగొట్టినట్లు సమాచారం. ధర్మవరం పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో కూడా వైసీపీ, బిజెపి కార్యకర్తల మధ్య స్వల్పంగా ఘర్షణ చోటు చేసుకుంది.

వైసీపీ వారు దొంగ ఓట్లు వేసుకు న్నారన్న ఆరోపణలపై ఇందిరమ్మ కాలనీకి బిజెపి అభ్యర్థి వై. సత్యకుమార్ వచ్చి వైసీపీ వారితో గొడవ పడినట్లు సమాచారం. అనంతపురంలోని నెంబర్ 2 స్కూలులో ఒక వైసీపీ నాయకుడు అనుమతులు లేకుండా ఉన్నాడని, మీరు ఎట్లా అనుమతి ఇస్తారంటూ టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ అక్కడికి వచ్చి గొడవ చేశారు. అదే విధంగా రాప్తాడు నియోజకవర్గం, కనగానపల్లి మండలం మద్ ్దలచెరువు గ్రామంలో టిడిపి, వైసీపీ కార్యకర్తలు స్వల్పంగా రాళ్ళు రువ్వుకున్నట్లు తెలియవచ్చింది. ఈ విధంగా అక్కడక్కడ స్వల్ప ఉద్రిక్తలు మినహా పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని చెప్పవచ్చు. ఓటర్లు పెద్ద ఎత్తున పోలింగ్‌కేంద్రాలకు వచ్చి తమ ఓటును వినియోగించుకున్నారు.

# కళ్యాణదుర్గంలో పోటెత్తిన ఓటర్లు


బూతులను పరిశీలిస్తున్న వైకాపా అభ్యర్థి తలారి రంగయ్య


బూతులను సందర్శిస్తున్న టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు


ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు, పోటీ పడుతున్న మహిళలు

( **మొదటి పేజీ తరువాయి** ) ఓటింగ్‌లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనంతో ఈ పరిణామం ఎవరికి అనుకూలమోనంటూ రాజకీయపార్టీలు లెక్కలు వేసుకుంటున్నాయి. సాదారణంగా ఓటింగ్ శాతం పెరిగితే అధికారపార్టీకి వ్యతిరేకంగా ప్రజలు వ్యవహరించారని లెక్కలు వేసేవారు, అయితే ఈ సారి పెద్దఎత్తున జరిగిన ఓటింగ్‌లో మహిళలు అధికంగా పాల్గొనండంతో ఎవరికి అనుకూలమో లెక్క లు వేస్తున్నారు. ఏదిఏమైనా ఈ సారి ఎన్నికల్లో ఓటు వేయాలనే కసితో ఓటింగ్‌లో పాల్గొన వైనం ఏ పార్టీకి లాభిస్తుందో కౌంటింగ్ వరకూ వేచిచూడాల్సిందే.

## పోలింగ్ పోటెత్తిన ఓటర్లు
### - ఉదయం నుంచి రాత్రి వరకు కొనసాగిన పోలింగ్ - ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యేతోపాటు టిడిపి, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు - ప్రశాంతంగా ముగిసిన పోలింగ్ ప్రక్రియ - చెదురు మొదురు సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతం - భారీగా నమోదైన ఓటింగ్ శాతం

కదిరి, మే 13 ప్రభాతవార్త

కదిరి నియోజకవర్గంతోపాటు 6 మండలాల్లో సోమవారం అసెంబ్లీ పార్లమెంట్ స్థానానికి జరిగిన ఎన్నికల పోలింగ్ ప్రశాతంగా ముగిసింది. కదిరి పట్టణంతోపాటు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటు హక్కును వినియోగించేందుకు పెద్ద ఎత్తున ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని, తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కదిరి పట్టణంలో ఉదయం 6:30 గంటలకి పోలింగ్ కేంద్రాల వద్ద మహిళలు, పురుషులు, చేరుకొని వేచి ఉండి ఓటు హక్కు వినియోగించు కున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు క్యూలైన్లలో వేచి ఉండి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం ఓటర్లతో నిండిపోయింది. ఎక్కడా లేనంతగా సోమవారం ఎన్నికల పోలింగ్‌లో ఓటర్లు పాల్గొని ఓటర్లు వేసినట్లు రాజకీయ పార్టీల నాయకులు పేర్కొన్నారు. రికార్డు స్థాయిలో ఓటింగ్ శాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా 21 బూతులలో పోలింగ్ ప్రక్రియ కొనసాగినట్లు ఆర్ఓ వంశీకృష్ణ తెలిపారు. తలుపుల మండలం ఓబుల్‌రెడ్డిపల్లి బూతులో వైసీపీ, టిడిపి నాయకులు ఘర్షణలో సిసి కెమెరాలు ధ్వంసం చేసినట్లు తెలిసింది. మున్సిపల్ పరిధిలోని కుటాగుళ్ల నాయకులు మధ్య చిన్నపాటి ఘర్షణ తలెత్తడంతో అక్కడే ఉన్న పోలీస్ సిబ్బంది గొడవను సర్దు మణిగించారు. కదిరి చరిత్రలోనే 78శాతంపైగా పోలింగ్ నమోదైంది. కదిరి డిఎస్‌పి శ్రీలత, పుల్లయ్యలు, పోలీస్ పోలింగ్ కేంద్రాలను సందర్శిస్తూ ఎన్నికల ప్రక్రియ సజావుగా ముగిసేలా చేపట్టారు. కదిరి నియోజకవర్గ వ్యాప్తంగా సోమవారం సాయంత్రం ఐదు గంటల వరకు జరిగిన పోలింగ్ కార్యక్రమంలో 67.92 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. ఏమైనా సోమవారం జరిగిన ఎన్నికలప్రక్రియ ప్రశాంతంగా ముగియడంతో అధికారులతోపాటు రాజకీయ పార్టీల నాయకుడు సైతం హర్షం వ్యక్తం చేశారు. నల్లచెరువు మండల కేంద్రం, గాండ్లపెంట మండలంలో రెక్కమాను, తలుపుల మండలం, ఓబుల్‌రెడ్డిపల్లి, తనకల్లు మండలంలో ఉస్తినిపల్లి, మల్రెడ్డిపల్లి, పోలింగ్ కేంద్రాలలో అర్ధరాత్రి వరకు పోలింగ్ కొనసాగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్న డిఎస్‌పి శ్రీలత ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.


ఓట్లు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు


ఓటు హక్కును వినియోగించుకుంటున్న మున్సిపల్ చైర్‌పర్సన్ దంపతులు

## సజావుగా ముగిసిన సార్వత్రిక ఎన్నికలు

నల్లచెరువు, మే 13, ప్రభాతవార్త:

నల్లచెరువు మండల వ్యాప్తంగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మండల వ్యాప్తంగా 25017 ఓటర్లు ఉండగా 27 బూతులు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో పురుషులు 12261, స్త్రీలు 12756 ఓటర్లు ఉండగా 88శాతం పోలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ రవికుమార్ అధికారి తెలిపారు. మండల వ్యాప్తంగా ఓటర్లు ఉదయం 6 గంటలకి క్యూలైన్‌లలో వేచి ఉండి తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. మండల పరిధిలోని పి.కొత్తపల్లి పంచాయతీ, పూలకుంట పంచాయతీలో ఇరు పార్టీల మధ్య ఘర్షణ జరగడంతో ఎస్సై కెయం లింగన్న ఇరు పార్టీలకు సర్దిచెప్పి పోలింగ్ కేంద్రాలను కొనసాగించారు.

నల్లచెరువు జెడ్పిహెచ్ స్కూల్క్స్, ఎంపిపి స్కూల్ 225 బూతులలో ఈవియంలు యంత్రాలు పనిచేయక పోవడంతో ఓటర్లు చాలా సేపు క్యూలైన్‌లలో వేచి ఉండాల్సి వచ్చింది. ఓటు వేయ దానికి వచ్చిన ఓటర్లకు కనీస నీటి సౌకర్యం కరువ య్యాయి. ఒక వైపు ఎండలు భగభగ మండుతుంటే ఓటు వినియోగించుకోవడానికి తరలి వచ్చిన ఓటర్లు దాహార్తిని తీర్చేవారు కరువయ్యారు. ఈ విషయమై పోలింగ్ కేంద్రా లలోని సిబ్బందిని, అధికారులను వివరణ అడగగా ఉదయం నుండి దాదాపు 20 క్యాన్‌లకు పైగా త్రాగునీటిని అందుబాటులో ఉంచామనీ అయి తే ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో ఉన్న త్రాగునీరు అయిపోయాయని తెలిపారు. ఇరు పార్టీలకు చెందిన నాయకులు వారి వారి సంబంధించిన ఓటర్లకు ప్యాకెట్స్ అందజేశారు. ఎండలు మండుతుండటంతో సరైన వసతులు ఏర్పాటు చేయలేదని ఓటర్లు అధికారులపై నిరాశ వ్యక్తం చేశారు. అదేవిధంగా క్యూలైన్‌లు సరిగా లేక పోవడంతో మహిళలు ఓటర్లు ఇబ్బందులకు గురయ్యారు. కొన్ని గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలలో పోలీస్ సిబ్బంది కొరత రావడంతో ఇరు పార్టీ మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. నల్లచెరువులోని 225 బూతులో కె.పూలకుంటలో 9 గంటలైనా ఓటింగ్ జరుగుతున్నట్లు గ్రామ ప్రజలు తెలిపారు. అదేవిధంగా మండలంలోని యువకులు మొదటిసారి ఓటు వేసి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.


కనీస సౌకర్యాలు లేకపోవడంతో ఓటు వేయడానికి క్యూలైన్‌లో ఎండకు నిలుచున్న మహిళలు


మొదటిసారి తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నందుకు ఆనందం వ్యక్తం చేస్తున్న యువకులు

## కుసుమవారిపల్లిలో హింసాత్మకంగా మారిన పోలింగ్
### - కత్తితో దాడి ఒకరి తీవ్ర గాయాలు

ఓబుళదేవరచెరువు, మే 13, ప్రభాతవార్త : మండల పరిధిలోని కుసుమవారిపల్లిలో సోమవారం జరిగిన సాధారణ ఎన్నికల పోలింగ్ హింసాత్మకంగా మారింది. బూత్ నెంబర్ 178, 179లో ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కాగా కొందరు వైసిపి నాయకులు ఓటర్లను బయబ్రాంతులకు గురిచేస్తున్నారని టిడిపి వర్గీయులు అడ్డు తగలడంతో ఇరువార్గల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో వైసిపి పార్టీకి చెందిన వారు దాడులకు ఉపక్రమించడంతో టిడిపి వారు ప్రతిఘించడంతో అక్కడ ఘర్షణకు దారి తీశాయి. ఈ దాడుల్లో వైసిపికి చెందిన డీలర్ నాగేంద్ర పొట్టపై రంగప్ప అనే వ్యక్తి కత్తితో దాడి చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. గాయపడ్డ డీలర్ నాగేంద్రను స్థానికులు కదిరి అసు పత్రికి తరలించి వైద్య చికిత్సలు అందిస్తున్నట్లు సమాచారం. పాతకక్షల నేప థ్యంలో గొడవలు జరిగాయా లేక ఇతర కారణాల వల్ల దాడులు జరిగాయా అన్నది పోలీసులు విచారణలో తేలాల్సి ఉంది. **పోలీసుల వైఫల్యం :** కుసుమ వారి పల్లిలో జరిగిన గొడవల్లో పోలీసుల వైఫల్యం ఉన్న ట్లు ప్రజలు ఆరోపించారు. గొడవలు జరిగే అకాశం ఉన్న ట్లు పోలీసులకు ముం దుస్తుగా సమాచారం ఇచ్చినా అక్కడ తగిన ఏర్పాట్లు చేయకపోవడం వల్లే వైసిపి టిడిపి వర్గాల మధ్య ఘర్షణ జరిగిందన్నారు. మార్చి 29 తేదీన టిడిపి పార్టీ ఎన్నికల ప్రచారం సందర్భంలో సైతం ఇరు పార్టీల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నా అక్కడ పోలీసు బందోబస్తు ఏర్పా టు చేయకపోవడం పోలీసుల నిర్లక్ష్య వైఖరికి కారణం అని పలువురు చర్చించుకున్నారు.


ఇరువర్గాల మధ్య వాగ్వివాదం

## ప్రభుత్వ వ్యతిరేక ఓటే తమ విజయానికి నాంది
### - కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, మే 13 ప్రభాతవార్త : ప్రభుత్వంపైన ఉన్న వ్యతి రేకతే ఎన్డీయే కూటమి అభ్యర్థి విజయదు ందుబి మోగిస్తుందని కదిరి నయో జకవర్గ కూటమి అభ్యర్థి కందికుంట వెంక టప్రసాద్ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం పట్టణంలోని కోనేరు సమీపం లోని పోలింగ్ బూతులో ఓటు హక్కును వినియోగి ంచుకు న్నారు. అనంతరం ఆయన మీడి యాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ వ్యతిరేక విధానాలే రాష్ట్ర వ్యాప్తం గా కూటమి పార్టీ గెలుపునకు సోపానాలన్నారు. కదిరి నియోజ కవర్గ వ్యాప్తంగా 20 ఏళ్లుగా తన కుటుంబంలో ఒక్కడిగా ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టామని, ప్రస్తుతం జరుగుతున్న సారవత్రిక ఎన్ని కల్లో ఓటింగ్ శాతం చూస్తుంటే ప్రభుత్వంపై వ్యతిరేకత ఎంతో ఉందో తేటతె ల్లమవుతోందన్నారు. జూన్ 4న కచ్చితంగా ఎన్డీయే కూటమి అధికా రంలోకి వస్తుందన్న కందికుంట ఆశాభావం వ్యక్తం చేశారు.


ఓటు హక్కు వినియోగిం చుకుంటున్న కందికుంట వెంకట ప్రసాద్ దంపతులు

04ATP13_04ATP13.qxd 13-05-2024 PM 11:59 Page 1



# ప్రశాంతంగా పోలింగ్

మడకశిర మే 13 ప్రభాతవార్త; నియోజకవర్గ వ్యాప్తంగా ఎక్కడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం చూపి దేశ సార్వభౌమాధికారాన్ని సమగ్రతను కాపాడటానికి వారి కర్తవ్యంగా మడకశిర నియోజకవర్గ ప్రజలందరు సోమవారం తమ ఓటు హక్కును వినియోగించుకొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా సాయంత్రం 6గంటలకు అందిన సమాచారం మేరకు 74.25 శాతం జరిగినట్లు అధికారులు తెలియజేశారు. ప్రజలతో పాటు సిడబ్ల్యూసి మెంబర్ రఘు వీరారెడ్డి నీల కంఠాపురంలో, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి స్థానిక జూనియర్ కళాశాలలో, మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత కాంగ్రెస్ అభ్యర్థి సుధాకర్ స్థానిక జూనియర్ కళాశాలలో, వైకాపా అభ్యర్థి ఈరలక్కప్ప పలారంలో, జడ్పిటీసి అనంతరాజు హొట్టేబెట్టలో, ఎంపిపి కవిత సత్య నారాయణరెడ్డి హెచ్ఆర్ పాళ్యంలో తమ ఓటు హక్కును వినియోగించుకొన్నారు.


కుంటుంబసమేతంగా ఓటు హక్కును వినియోగించుకొన్న సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరా


కుంటుంబసమేతంగా ఓటు హక్కును వినియోగించుకొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి


ఓటు హక్కును వినియోగించుకొన్న మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత కాంగ్రెస్ అభ్యర్థి సుధాకర్


కుంటుంబసమేతంగా ఓటు హక్కును వినియోగించుకొన్న జట్పిటీసి అనంతరాజు


కుంటుంబసమేతంగా ఓటు హక్కును వినియోగించుకొన్న ఎంపిపి కవిత సత్యనారాయణరెడ్డి


ఓటు హక్కును వినియోగించుకొన్న వైకాపా అభ్యర్థి ఈరలక్కప్ప

# ఓటుహక్కును వినియోగించుకున్న రాజకీయ ప్రముఖులు

## -స్వగ్రామాల్లో ఓట్లు వేసిన టీడీపీ, వైఎస్సార్‌సీపీ, కాంగ్రెస్ అభ్యర్థులు

ఉరవకొండ, మే 13 ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సోమవారం జరిగిన పోలింగ్‌లో ఉరవకొండ అసెంబ్లీ స్థానానికి బరిలో నిలిచిన, అభ్యర్థులు, ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉరవకొండ మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల గ్రామంలో సిట్టింగ్ ఎమ్మెల్యే, టీడీపీ అభ్యర్థి పయ్యావుల కేశవ్ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

రాకెట్ల గ్రామంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి తన సతీమణి వై.భువనేశ్వరితో కలిసి ఓటు హక్కును వినియోగించుకోగా అదే గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి తన సతీమణి వై.సుభద్రాదేవి కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి తన స్వగ్రామమైన వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు పెద్ద కౌకుంట్లలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై.ప్రణయ్‌రెడ్డి, యువనేతలు వై.నిఖిల్‌రెడ్డి, వై.అవినాష్‌రెడ్డి రాకెట్లలో, యువ నేత వై.భీమరెడ్డి కొనకొండ్లలో, టీడీపీ యువ నాయకులు పయ్యావుల విక్రమ సింహా, పయ్యావుల విజయ్‌సింహాలు పెద్ద కౌకుంట్లలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.


పెద్ద కౌకుంట్లలో ఓటు హక్కును వినియోగించుకొని వేలి సిరా గుర్తును చూపుతున్న టీడీపీ అభ్యర్థి పయ్యావుల కేశవ్


రాకెట్లలో ఓటుహక్కును వినియోగించుకుని వేలి సిరా గుర్తును చూపుతున్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి


ఓటు హక్కును వినియోగించుకొని వేలి సిరా గుర్తు చూపుతున్న కాంగ్రెస్ అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి


వేలికి సిరా గుర్తును చూపుతున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి


వేలి సిరా గుర్తును చూపుతున్న వైఎస్సార్‌సీపీ యువనేత వై.ప్రణయ్‌రెడ్డి

# రాయదుర్గంలో ప్రశాంతంగా ఎన్నికలు - 7గంటల వరకు 74శాతం పోలింగ్

రాయదుర్గం, మే 13 ప్రభాతవార్త:

సోమవారం జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. నియోజకవర్గ వ్యాప్తంగా ఎక్కడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలింగ్ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఓటర్లు బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రధాన పార్టీలైన తెలుగుదేశం, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు తమ గెలును ఎవరికి వారే ధీమా వ్యక్తం చేసుకున్నారు. పట్టణంలోని 7వ వార్డులో ప్రభుత్వ పాఠశాలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు తమ కుటుంబ సమేతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వైసీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి పట్టణంలోని 14వ వార్డులో తమ కుటుంబంలో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ముఖ్యంగా ఈ రెండు పార్టీల మధ్యనే గట్టి పోటీ నెలకొంది. రాయదుర్గం పట్టణంలో దాదాపు 25వార్డుల్లో తెలుగుదేశంకు అనుకూలంగా ఓటర్లు తీర్పును ఇవ్వగా నియోజకవర్గంలో మిగిలిన ఐదు మండలాల్లో నువానేనా అన్నటూ పోటా పోటీ నెలకొంది. మొత్తానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులకు ఓటర్లు అనుకూలంగా తీర్పును ఇచ్చినట్లు అంచనా. నియోజకవర్గం వ్యాప్తంగా 2.68లక్షల ఓటర్లు ఉండగా దాదాపు 90శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల అధికారులు పోలింగ్ సరళిని ఎప్పటికప్పుడు మీడియాకు తెలపడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారు. మొత్తానికి సాయంకాలం 7గంటల వరకు 74శాతం పోలింగ్ జరిగినట్లు అధికారులు వెల్లడించారు.


ఓటు హక్కును వినియోగించుకుంటున్న తెదేపా అభ్యర్థి కాలవ


ఓటు హక్కును వినియోగించుకుంటున్న వైకాపా అభ్యర్థి మెట్టు.


ఓటు వేయడానికి భారులు తీరిన ఓటర్లు

# పయ్యావుల కేశవ్ తీరు దొంగే దొంగ అన్నట్టుంది..!

## -కౌకుంట్ల పంచాయతీలో దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు -అధికారులను బ్లాక్ మెయిల్ చేసే తీరుగా కేశవ్ తీరు

## -సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్‌సీపీదే విజయం - విలేఖరులతో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, మే 13 ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సందర్భంగా టీడీపీ అభ్యర్థి పయ్యావుల కేశవ్ ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తూ, దౌర్జన్యాలకు పాల్పడుతూ వైఎస్సార్‌సీపీ అగ్రమాలకు పాల్పడే అవకాశం ఉందని మాట్లాడటం దొంగే దొంగ అన్నట్టు ఉందని వైఎస్సార్‌సీపీ ఉరవకొండ అసెంబ్లీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి ఎద్దేవా చేశారు. సోమవారం ఆయన తన స్వగ్రామం ఉరవకొండ మండల పరిధిలోని రాకెట్లలో ఓటు హక్కును వినియోగించుకున్న అనంతరం విలేఖరులతో మాట్లాడారు.

పలు ప్రాంతాల్లో ఆదివారం రాత్రి నుంచి వర్షం రావడంవల్ల వెలుతురు సరిగాలేక పోలింగ్ కేంద్రాల్లోని ఈవీఎంలవద్ద పార్టీ గుర్తులు ఓటర్లకు సరిగ్గా కనిపించని పరిస్థితి నెలకొందని అటువంటి ప్రాంతాల్లో లైటింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను కోరామన్నారు. టీడీపీ అభ్యర్థి కేశవ్ తన సొంత పంచాయతీ పరిధిలోని వై.రాంపురం గ్రామంలో పోలింగ్ ఏజెంటుగా ఒక మర్డర్ కేసులో ముద్దాయిను కూర్చోబెట్టి బెదిరింపులకు పాల్పడుతున్నాడని మర్డర్ కేసులో ముద్దాయిను ఎవరైనా ఏజెంటుగా పెడతారా అని ప్రశ్నించారు. ఈ బెదిరింపు ధోరణిపై వైఎస్సార్‌సీపీ వారు అభ్యంతరం తెలుపడంతో ఆ పోలింగ్ బూతుల్లో కొద్దిసేపు పోలింగ్ కూడా నిలిచి పోవాల్సి వచ్చిందన్నారు. టీడీపీ అభ్యర్థి తాను తప్పుడు పనులు చేస్తూ ఇతరులను నిందించడం పరిపాటిగా మారిందన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంవల్ల ప్రజలు ఎవరికి ఓటు వేస్తున్నారో తెలుస్తోందని ప్రజలను భయపెడుతున్నారని వాపోయారు. ఉదయం నుండే ఓటర్లు వైఎస్సార్‌సీపీకు మద్దతుగా పోలింగ్ కేంద్రాలకు తరలివస్తుండటంతో ఓర్చుకోలేక బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్నారిని సైతం బెదిరించి తమ పనులు చేసుకోవాలని ఆయన చూస్తున్నారన్నారు. ఆయన ఎప్పుడూ ఉద్యోగుల వ్యతిరేకేనని స్పష్టం అవుతోందన్నారు. ఈ ఎన్నికల్లో నియోజక వర్గంలో వైఎస్సార్‌సీపీ విజయం సాధించబోతోందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఆయన కౌకుంట్ల, వై.రాంపురం, రాచేపల్లిలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించి నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎక్కడా గొడవలు, ఘర్షణలు జరుగకుండా ఎన్నికల అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు.


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి

# ఓటు హక్కును వినియోగించుకున్న అభ్యర్థులు,జిల్లా కలెక్టర్


ఓటు హక్కును వినియోగించుకుంటున్న దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి


ఓటు వేసినట్లు వేలు చూపుతున్న పల్లె సింధూరరెడ్డి కుటుంబ సభ్యులు


ఓటు హక్కును వినియోగించుకున్నట్లు చూపుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు దంపతులు

పుట్టపర్తి టౌన్ మే 13 ప్రభాతవార్త

పుట్టపర్తి నియోజకవర్గం వైసిపి అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి.టిడిపి అభ్యర్థి పల్లె సింధూరరెడ్డి,మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించారు.సోమవారం వైసిపి అభ్యర్థి తన స్వగ్రామమైన నల్లశింగయ్యగారిపల్లిలో దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తన కుటుంబంతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.టిడిపి అభ్యర్థి పల్లె సింధూరరెడ్డి ఆమె భర్త వెంకటకృష్ణకిషోర్‌రెడ్డి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని చిన్నపల్లి ఉన్నతపాఠశాలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.అలాగే జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ దంపలతులు పట్టణంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.కాంగ్రెస్ అభ్యర్థి దాదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి తన సొంత గ్రామమైన అమడగూరు మండలం ఏ కొత్తపల్లిలో తమ ఓటు హక్కును కుటంబ సభ్యులతో కలిసి వినియోగించుకున్నారు.

# స్ట్రాంగ్ రూముల్లో అభ్యర్థుల భవితవ్యం భద్రం

( మొదటి పేజీ తరువాయి ) పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని ఓడిసి మండలంలో కుసుమ వారిపల్లి గ్రామం నందు వైఎస్ఆర్‌సిపికి చెందిన డీలర్ ఇంద్రప్పపై ఈశ్వరయ్య అనే వ్యక్తి దాడి చేసి గాయపరిచాడు. ఇది పాత కక్షల కారణంగానే జరిగిందని పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి. నియోజకవర్గాల వారీగా పోలింగ్ చివరి సమయం 06:00 గంటలకు నమోదైన వివరాలు ఇలా ఉన్నాయి. 155-రాప్తాడు - 73.01%, 156-మడకశిర 74.25%, 157-హిందూపురం 73.32%, 158-పెనుకొండ గరిష్ఠంగా 78.77%, 159 పుట్టపర్తి 75.22%, 160-ధర్మవరం 76.10%, 161-కదిరి అత్యల్పంగా 72.24% పోలింగ్ నమోదు అయ్యింది. పోలింగ్ సమయం సాయంత్రం 6:00 గంటలకు పూర్తయినప్పటికీ పలు పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు వరుసలో నిలబడి ఉండడంతో దాదాపు రాత్రి 10 గంటల వరకు పోలింగ్ కొనసాగించడంతో జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గాల వారిగా మరింత అధికంగా పోలింగ్ శాతం పెరిగినట్లు అధికార వర్గాలు తెలిపాయి. పోలింగ్ అనంతరం మడకశిర, హిందూపురం, కదిరి, పెనుకొండ నియోజకవర్గాలకు సంబంధించి ఈవిఎంలను హిందూపురం సమీపంలోని మళుగూరు సమీపంలోని బిట్స్ కళాశాలలోని స్ట్రాంగ్ రూముల్లో ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు భద్రపరిచారు. అదే విధంగా పుట్టపర్తి, ధర్మవరం నియోజకవర్గాలకు సంబంధించిన ఈవి ఎంలను లేపాక్షి మండలం చోళ సముద్రం వద్ద గల డా.బి .ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలోని స్ట్రాంగ్ రూముల్లో రిటర్నింగ్ అధికారులు భద్రపరిచారు. కాగా, అభ్యర్థులు తాము విజయం సాధిస్తామంటే తాము విజయం సాధిస్తామని ఓటరు నాడి విశ్లేషించుకుంటూ గెలుపుపై ఊహానాగానాలలో తెలియాడుతున్నారు. ముఖ్యంగా తమకు ఆయా పోలింగ్ బూత్‌ల నుండి పోలైన ఓట్లను లెక్కలు వేసుకుంటూ తాము తప్పక విజయం సాధిస్తామని గెలుపుపై ఎవరి అంచనాలు వారు వేసుకుంటూ నాయకులు, కార్యకర్తలతో సమాలోచనలు జరుపుకుంటున్నారు. జూన్ 4వ తేదిన కౌటింగ్‌కు నిర్ణయించడంతో మరో 22 రోజులు, అనగా 528 గంటల పాటు అభ్యర్థుల్లో ఉత్కంఠ కొనసాగనుంది.

**ఓటు హక్కువినియోగించుకున్న ప్రముఖులు :** శ్రీసత్యసాయిజిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పుట్టపర్తిలోని 107ఎ పోలింగ్ కేంద్రం నుండి తన ఓటు హక్కును తమ కుటుంబంతో పాటు వినియోగించుకున్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సిందూర రెడ్డి, ఆమె భర్త పల్లె క్రిష్ణకిషోర్ రెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు పట్టపర్తిలోనిచిన్నంపల్లి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం నందు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీదర్ రెడ్డి, ఆయనభర్య అపర్ణరెడ్డితో పాటు వారి పిల్లలు, ఇతర కుటుంబ సభ్యులు నల్లమాడ మండలంలోని నల్లసింగరాయ పల్లిలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

# కుటుంబీకులతో ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, మే 13 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ వైసీపీ అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డి సోమవారం తన కుటుంబీకులతో కలసి నగరంలోని కోర్టు రోడ్డులోని ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయమే పోలింగ్ బూత్‌కు వెళ్లి కుటుంబీకులతో కలసి క్యూలైన్‌లో వెళ్లి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమం, అనంతపురం నగరంలో వైఎస్.జగన్‌మోహన్‌రెడి సహకారంతో చేసిన అభివృద్ధి నగర ప్రజలంతా గుర్తిస్తున్నారని ప్రజలంతా మరోమారు వైసీపీకి ఓటు వేసి గెలిపించబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేతోపాటు ఆయన సోదరులు అనంత సుబ్బారెడ్డితోపాటు కుటుంబీకులు ఓటింగ్‌లో పాల్గొన్నారు.


కుటుంబీకులతో కలసి ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే అనంత

# హిందూపురంలో భారీగా పోలింగ్ - చిలమత్తూరు, లేపాక్షిలో ఘర్షణలు

( మొదటి పేజీ తరువాయి ) జరగడం విశేషం. కాగా చిలమత్తూరు మండలం హుస్సేనాపురం పోలింగ్ కేంద్రం వద్ద టిడిపి, వైసిపి వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. వైసిపికి చెందిన ఎంపిపి పురుషోత్తంరెడ్డిపై టిడిపి వర్గీయులు కట్టెలు, రాళ్లతో దాడి చేసి రెండు ఫార్చువల్ కార్ల అద్దాలు ధ్వంసం చేశారు. వైసిపి కార్యకర్త నవీన్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. టిడిపికి చెందిన కార్యకర్తకు కూడా దెబ్బలు తగిలాయి. పరస్పరం పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నారు. మరోవైపు లేపాక్షి మండలం చోళసముద్రంలో కూడా పోలింగ్ కేంద్రం వద్ద టిడిపి, వైసిపి వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. పరస్పరం తన్నుకున్నారు. మండల కన్వీనర్ నారాయణస్వామిపై టిడిపికి చెందిన వారు దాడికి దిగారు. ఇదిలా ఉండగా ఉదయం పట్టణంలోని చౌడేశ్వరికాలనీలో పోలింగ్ కేంద్రంలో ఎమ్మెల్యే బాలకృష్ణ దంపతులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కురుబ దీపిక, ఆమె భర్త వైసిపి నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి స్వగ్రామం బీరేపల్లిలో ఓటు వేశారు. ఆ పార్టీ ఎంపి అభ్యర్థి శాంతమ్మ 17వవార్డులో ఓటు హక్కు వినియోగించుకున్నారు. మార్కెట్‌యార్డుచైర్ పర్సన్ ఆర్కె ఫిర్దోస్ ఖలీల్ దంపతులు మేళాపురంలో ఓటు వేశారు. స్వతంత్ర అభ్యర్థి స్వామి పరిపూర్ణానంద పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఉదయం కొద్దిసేపు కొట్నూరులో ఈవిఎం మొరాయించడంతో పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. అదేవిధంగా మండలంలోని కిరికెర ఇందిరమ్మ కాలనీలో రోడ్డు సౌకర్యం లేదని, నాయకులెవరూ పట్టించుకోలేదని నిరసిస్తూ స్థానికులు పోలింగ్ బహిష్కరించారు. విషయం తెలిసిన టిడిపి, వైసిపికి చెందిన నాయకులు అక్కడికి వెళ్లి హామీలు ఇవ్వడంతో పోలింగ్ ప్రారంభమైంది.

# .వైసీపీలో జోష్.. గెలుపుపై ధీమా

## - కుటుంబీకులతో కలసి ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, మే 13 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపిలో ఎన్నికల సరళిపై మరోమారు గెలుపొందుతామన్న ధీమాతో ఎన్నికల తర్వాత జోష్ కనిపించింది. అనంతపురం అర్బన్ నియోజకవర్గ స్థానాకలు జరిగిన ఎన్నికల్లో ఉదయం నుంచే నియోజకవర్గ వ్యాప్తగా ప్రజలు భారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గత ఐదేళ్ల పాలనలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి చేసిన అభివృద్ధి ప్రజా సంక్షేమంతోపాటు కోవిడ్ విపత్తులో నగరంలో వరదల సమయంలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అందించిన తోడ్పాటును నగర ప్రజలు ఓటు రూపంలో మద్దతుగా నిలిచారని వైసీపీ శ్రేణులు భావిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని రీతిలో మహిళలు పెద్ద ఎత్తున ఓటింగ్‌లో పాల్గొనడంతో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు అందించిన సంక్షేమం, తమకు లాభించిందని వైసీపీ నేతలు భావిస్తున్నారు. దీనికితోడు నగరానికి టిడిపి అభ్యర్థి పరిచయం లేని వ్యక్తి కావడం, నిత్యం ప్రజల్లో ఉటూ ప్రజా సమస్యల కోసం శ్రమించే వ్యక్తి అనంత వెంకటరామిరెడ్డి కావడం తమకు లాభించిందన్న భావనను వైసీపీ శ్రేణులు వ్యక్తం చేస్తున్నారు. పోలింగ్ అనంతరం పెద్ద ఎత్తున వైసీపీ శ్రేణులు ఎమ్మెల్యేను కలిసి తమ డివిజన్ పరిధిలో జరిగిన ఓటింగ్‌ను వివరించి ఆయా డివిజన్లలో తమకున్న సానుకూల అంశాలు వైసీపీకి రానున్న ఓట్లను వివరించారు. మరోమారు అనంతపురం నగరంలో వైసీపీ జెండా ఎగురవే స్తామన్న ధీమాను పార్టీ శ్రేణులు వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ కొన్ని నెలలపాటు కష్టపడి పని చేసి తమ వెంట నిలిచినందుకు ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కార్యకర్తలను అభినందించారు.


ఎమ్మెల్యే అనంతతో వైసీపీ శ్రేణులు

# 'దాడి'పత్రిలో ఎన్నికల ఉద్రిక్తత..!

( మొదటి పేజీ తరువాయి ) ఎమ్మెల్యే ఆరోపించారు. రాయదుర్గం నుంచి వచ్చిన ఓ నాయకునికి వత్తాసు పలుకుతూ తన కుమారుడు హర్షవర్ధన్‌రెడ్డిని మాత్రం కట్టడి చేసే ప్రయత్నం చేయం ఎంతవరకు సబబని ఆయన విమర్శించారు. తమకు అనుకూలంగా ఉన్న పాతకోట, ఓంశాంతి కాలనీల్లో ఓటర్లను భయపెట్టి పోలింగ్ శాతాన్ని తగ్గించాలనే దురుద్దేశంతోనే తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి అస్మిత్‌రెడ్డి ద్విచక్రవాహనాల్లో సంచరిస్తున్నాడనే సమాచారంతోనే తాము అక్కడికి వెళ్లామని, తెదేపా కార్యకర్తలు హఠాత్తుగా రాళ్లతో దాడికి పాల్పడ్డారని వివరించారు. ఈ దాడిలో ఎమ్మెల్యేకు చెందిన మూడు కార్లు, తెదేపా అభ్యర్థికి చెందిన ఓ కారు కూడా పాక్షికంగా దెబ్బతిన్నాయి. పాతకోటలో తెదేపాకు మద్దతుగా నిలిచిన ఓ స్వతంత్ర అభ్యర్థి ఏజెంట్‌పై ఎమ్మెల్యే అనుచరులు దాడికి పాల్పడటంతో ఘర్షణ చోటు చేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న జేసీ ప్రభాకర్‌రెడ్డి, దీపక్‌రెడ్డిలు తమ అనుచరులతో సంఘటనా స్థలానికి చేరుకొని ఏఎస్పీ రామకృష్ణ, డీఎస్పీ గంగయ్యలతో వాగ్వాదానికి దిగారు. సమాచారమందుకున్న ఎస్పీ అమిత్ బర్దార్ తాడిపత్రికి చేరుకొని పరిస్థితిని చక్కదిద్దారు. జరిగిన దాడులపై ఎమ్మెల్యే కుమారుడు హర్షవర్ధన్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థులిద్దరినీ, జేసీ ప్రభాకర్‌రెడ్డి, దీపక్‌రెడ్డి,హర్షవర్ధన్‌రెడ్డిలను గృహనిర్బంధం చేసి పోలింగ్‌ను సజావుగా సాగేలా ఎస్పీ చర్యలు తీసుకున్నారు.

**కోనుప్పలపాడులో..** యాడికి మండలం కోనుప్పలపాడులో తెదేపా, వైకాపా వర్గాల మధ్య తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఇక్కడి ఉన్నత పాఠశాలలోని పోలింగ్ స్టేషన్‌లో ఓటు వేసేందుకు వచ్చిన నలుగురు వ్యక్తులపై వైకాపా ఏజెంట్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. వారు స్థానికంగా లేరని, ఆధార్‌కార్డు చూపమని ఏజెంట్లు అడ్డు చెప్పడంతో ఆ ఓటర్లకు మద్దతుగా తెదేపా నాయకులు ముందుకు వచ్చారు. మాటా మాటా పెరిగి రాళ్లదాడికి దారితీసింది. ఈ ఘటనలో ఇరువర్గాలకు చెందిన వారు తీవ్రంగా గాయపడ్డారు. సీఐ నాగార్జునరెడ్డి అక్కడికి చేరుకొని ఇరు వర్గాలను చెదరగొట్టి పరిస్థితిని చక్కదిద్దారు.

**రాయలచెరువులో..!** మండల పరిధిలోని రాయలచెరువులో దొంగ ఓటు వేసేందుకు వచ్చిన వ్యక్తిని అడ్డుకున్నాడనే నెపంతో అశోక్ అనే ఏజెంటుపై తెదేపా నాయకులు దాడికి పాల్పడ్డారు. కారణం చెప్పకుండా తన ద్విచక్రవాహనం లాక్కొని రంగయ్య, పరిమి చరణ్, మదమంచి శివతో పాటు తెదేపా కార్యకర్తలు చాకలి గుర్రప్ప, హసన్‌వలి, సుధాకర్, మాదాల అనిల్, వినయ్, ప్రవీణ్ తదితరులు మూకుమ్మడిగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని బాధితుడు అశోక్ సీఐకి ఫిర్యాదు చేశాడు. రాత పూర్వక ఫిర్యాదు ఇవ్వండని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ పేర్కొన్నారు.


ఘటనా స్థలంలో పోలీసుల పహారా


కోనుప్పలపాడులో సీఐ నాగార్జునరెడ్డి బందోబస్తు

# సజావుగా సాగిన పోలింగ్

( మొదటి పేజీ తరువాయి ) ఓటర్ల క్యూలు ఉండడంతో పోలింగ్ పూర్తయ్యేందుకు మరింత సమయం పట్టే అవకాశం ఉందని ఆర్ఓ తెలిపారు. పోలింగ్ పూర్తయితే 80శాతం పోలింగ్ నమోదు అవుతుందని అంచనా వేశారు. నియోజక వర్గంలో 2,45,758మంది ఓటర్లు ఉండగా సాయంత్రం 6 గంటల సమయానికి 1,87,021 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినిగించుకున్నారు. ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి దంపతులు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 201వ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. మాజీ ఎంఎల్ఏ గోనుగుంట్ల సూర్యనారాయణ దంపతులు గిర్రాజు కాలనీలోని 243వ పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కూటమి అభ్యర్థి సత్యకుమార్ 187వ పోలింగ్ బూతులో ఓటు వేశారు. జనసేన నేత చిలకం మధుసూధనరెడ్డి 219వ పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. అభ్యర్థులు అన్ని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి 27వ వార్డు పోలింగ్ స్టేషన్‌లో కూటమి మద్దతు దారులపై డిఎస్‌పి శ్రీనివాసులు లాఠీ చేయడంతో కొందరు స్వల్పంగా గాయపడ్డారు. దీంతో కూటమి ఏజెంట్లతో పాటు పలువురు నిరసన వ్యక్తం చేశారు. కూటమి అభ్యర్థి సత్యకుమార్ సంఘటా స్థలికి వచ్చి డిఎస్‌పి చర్యలను ప్రశ్నించారు. పోలీసులు పక్షపాత ధోరణి వీడాలని ఆయన హితవు పలికారు. ముదిగుబ్బ మండలం జొన్నలకొత్తపల్లి, బత్తలపల్లి మండలం ఎం చెర్లోపల్లిలలో వైసిపి, కూటమి మద్దతు దారులకు మధ్య స్వల్ప ఘర్షణలు చోటు చేసుకున్నాయి. పలు పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు లేవని ఓటర్లు వాపోయారు.

ఓటరు స్లిప్పులు అందకపోవడంతో పలువురు ఓటు వేయకుండానే వెనుతిరిగి పోయారు. పోలింగ్ శాతం అత్యధికంగా పెరగడంతో విజయావకాశాలపై ఎవరివారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగనందుకు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఇవిఎంలలో నిక్షిప్తమైన ఓట్లు ఎవరి భవిష్యత్తును నిర్ణయిస్తాయో జూన్ 4 వరకూ వేచిచూడాల్సిందే.


శాంతినగర్‌లోని పోలింగ్ కేంద్రంలో కిక్కిరిసి ఓటర్లు